17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 21 జూలై 2024 పేజీలు 10

# గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌తో అభివృద్ధి

- లక్షన్నర కోట్లతో మూసి ప్రక్షాళన
- లండన్ థేమ్స్‌లా మూసీ సుందరీకరణ
- గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గోపన్పల్లి ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి మరింత అభివృా ఎద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం గోపన్పల్లి ఫ్లైఓవర్ను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ

మిగతా 2లో



# వంకర చూపుల సిఐ సస్పెండ్



- పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మహిళకు అసభ్యకర మెసేజ్‌లు
- అందంగా ఉన్నావు అంటూ తను రమ్మన్న చోటికి రావాలని మెసేజ్‌లు
- సీపీకి ఫిర్యాదు చేసిన బాధిత మహిళ
- సనత్ నగర్ సీఐ పురేందర్ రెడ్డిని సస్పెండ్ చేసిన సిపి

సనత్ నగర్ మేజర్ న్యూస్; బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉంటూ బాధితురాలికి సహాయం చేయాల్సింది పోయి వంకర బుద్ధితో మెసేజ్ లు పెట్టిన ఓ సి ఐ సస్పెండ్ గురయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సనత్ నగర్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న పురెందర్ రెడ్డి పోలీస్ స్టేషన్కు వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్య కరంగా మెసేజ్ లు పంపుతూ ఇబ్బందులు పెట్టాడు. ఈ విషయమై ఆ మహిళ సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేయడంతో సనత్ నగర్ ఇన్స్‌పెక్టర్ పురేందర్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు సైబరాబాద్ పోలీసు కమిషనర్. బాధితురాలు సైబరాబాద్ సీపీని ఆశ్రయించి, సిఐ చేసిన చాటింగ్ సీపి దృాఎష్టికి తీసుకువెళ్లారు. సనత్ నగర్ ఎస్ హెచ్ ఓ గా పనిచేస్తున్న పురందరెడ్డి అందంగా ఉన్నావు అంటూ... నేను రమ్మన్న చోటికి రావాలి... అని మెసేజ్ లు పంపాడు. పోలీస్ శాఖకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించిన సనత్ నగర్ సీఐపై సస్పెన్షన్ వేటు పడింది.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

## రూ.7 కోట్ల విలువ చేసే కేజీ హెరాయిన్ స్వాధీనం
## రాజస్థాన్‌కు చెందిన నలుగురు ముఠా సభ్యుల పట్టివేత



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. శంషాబాద్లో దాదాపు కేజీ హెరాయిన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్కు హెరాయిన్ తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అదుపులోకి తీసుకున్నారు. శిల్పారామం సమీపంలో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి

మిగతా 2లో




# గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌తో అభివృద్ధి



**మొదటి పేజి తరువాయి :**ఏవిఎన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శాంశక,తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృఎద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, తెలంగాణ ఏంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి,రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్,హమీద్ పటేల్ ,దొడ్ల వెంకటేష్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్, ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డీసీ రజినీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం జెండా ఊపి ఫ్లైఓవర్ పైకి ఉమెన్ బైకర్స్ను సీఎం రేవంత్ రెడ్డి అనుమతించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అభివృఎద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. లండన్ థేమ్స్ నదిలా మూసీ నదిని లక్షన్నర కోట్లతో సుందరీకరించబోతున్నామన్నారు. మూసీ రివర్ డెవలప్మెంట్ కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు.హైదరాబాద్ ను విశ్వనగరంగా అభివృఎద్ధి చేసుకోవడమే మన ముందున్న లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం మూసీ అంటే ముక్కు మూసుకునే పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రపంచ పర్యాటకులు సందర్శించేలా మూసీ అభివృఎద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మూసీ అభివృఎద్ధి చూడగానే ప్రజా ప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్ అభివృఎద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలన్నారు. వచ్చే పదేళ్లలో హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నానని తెలిపారు. తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని, హైదరాబాద్కు ఎవరు వచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, దేశం నలుమూలల నుంచి ఎవరు వచ్చినా అక్కున చేర్చుకుంటున్నామన్నారు. గోపన్పల్లిలో ఎకరం రూ.100 కోట్లు పలుకుతోందని, ఇక్కడికి వచ్చిన ఐటీ, ఫార్మా సంస్థల వల్ల భూమి ధర పెరిగిందని సీఎం తెలిపారు.ఔటర్ రింగడ్డు, రీజినల్ రింగడ్డు మధ్య సెమి అర్బన్ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిదిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద రూ. 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లై ఓవర్ ను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. ఈ రోజు మన నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం మొదటి కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి ,అధికారులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరువున ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు డీఈ మోహన్ నాయక్, ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈఈ మధుసూదన్, డీఈ సీతారామయ్య, ఏఈ అజయ్ కుమార్,జి హెచ్ ఏం సి అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్ ,ఈఈ శ్రీనివాస్ ,డీఈ రమేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, శ్రేయబిలాషులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతం స్నాతకోత్సవంలో 1490 మందికి పట్టాల ప్రదానం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ సీఈవో రామ్ గోపాల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 15న పట్టభద్రుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరువుకుంది. విభిన్న విద్యా విభాగాలకు చెందిన 1,490 మందికి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ బ్యాంకింగ్ వ్యూహకర్త బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి రామ్ గోపాల్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వేగంగా మారుతున్న సాంకేతికత, సుస్థిరతపై అవగాహన పెంపొందించే ఈ యుగం లో, మనం దృఎష్టిని లాభాపేక్ష నుంచి ప్రభావం వైవుకు మరల్చాలని ఆయన ఉద్బోధించాడు. పోటీ కంటే సహకారం ద్వారా విలువను సృఎష్టించడం, ఆదేశం కంటే సమన్వయం తో విధులు నిర్వహించడం బాధ్యతాయుతంగా ఉంటుందన్నారు.నియంత్రణ నుంచి వేగవంత మైన అభ్యాసం, అనుసరణకు అనుగుణంగా పని పద్ధతులు అభివృఎద్ధి చేయడం తప్పనిసరని చెప్పారు. కేవలం వృఎత్తి నిపుణులుగా కాకుండా పరిపూర్ణ వ్యక్తులుగా మనల్ని మనం తీర్చి దిద్దుకోవడం మంచిదని హితవు పలికారు. కష్టపడి పనిచేయడం, కొత్త అనుభవాలను స్వీకరించడం, వైఫల్యం నుంచి నేర్చుకోవడం, అర్థవంతమైన సంబంధాలను పెంపొందించుకోవాలని పట్టభద్రులకు సూచించారు. తమ ప్రయాణంలో ఆనందాన్ని వెతుక్కోవడం, మన సమాజాన్ని సుసంపన్నం చేయడానికి తిరిగి ఇవ్వడాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని రామ్ గోపాల్ హితబోధ చేశారు .సభాధ్యక్షత వహించిన ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ వై .గౌతమరావు మాట్లాడుతూ, సంపూర్ణ విద్య పట్ల గీతం అంకితభావాన్ని నొక్కిచెప్పారు. 'మేము 360 డిగ్రీల అభ్యాస అనుభవాన్ని పెపొందించే విద్యార్థి- కేంద్రీకృఎత వాతావరణాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నాము. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా అద్భుతమైన పరిశోధనలో పాల్గొనడానికి గణనీయమైన ప్రభావాన్ని చూసే నివుణులుగా తీర్చిదిద్దడంతో పాటు సమాజంలోని సానుకూల మార్పును అందివుచ్చుకోవాలనేది మా లక్ష్యం' అన్నారు.గీతం-హెదరాబాద్ వార్షిక నివేదికను అదనవు ఉపకులపతి (ప్రోవీసీ) ప్రొఫెసర్ డీ.ఎస్. రావు సమర్పించారు. గీతం హైదరాబాద్ ద కృఎథం, సమాజంలో పట్టభద్రుల పాత్ర గురించి మాట్లాడుతూ , ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో కూడిన అసాధారణమైన జ్ఞాన ఆధారిత సంస్థగా గీతం విద్యా సంస్థను తీర్చదిద్దడంపై దృఎష్టి, కేంద్రీకరించినట్టు చెప్పారు. ప్రపంచం వేగంగా అభివృఎద్ధి చెందుతోందని,అవి ష్కరణ, సృఎజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనల పట్ల విబద్ధత తమ పట్టభద్రులను సమాజం వైవు నడిపించడానికి, అర్థపంచంగా అందించడానికి సన్నద్ధం వేస్తోందన్నారు. వారు ప్రపంచంలోకి అడుగు పెట్టినప్పుడు, తమ భవిష్యత్తును రూపొందించుకునే బాధ్యత విద్యార్థులపైనె ఉందని, వారు ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదని ప్రొఫెసర్ డి.ఎస్.రావు వ్యాఖ్యానిం చారు. గీతం విశ్వవిద్యాలయం,' హైదరాబాద్ 152 స్నాతకోత్సవం అకడమిక్ ఎక్సలెన్స్, విద్యార్థుల సమగ్రాభివృఎద్ధికి సంస్థ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఉదాహరణ విభిన్న శ్రేణి విభాగాలు, అనువర్తిత అధ్యానంపై దృఎష్టి పరిశోధనకు ప్రాధాన్యతలు గీతం పట్టభద్రులను మార్పుకు అనుగుణంగా సన్నద్ధులయ్యేలా సిద్ధం వేస్తోందని, ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపే భవిష్యత్తు నాయకులుగా వారినీ తీర్చి దిద్దుతోందని చెప్పారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో 2023-24 విద్యా సంవత్సరంలో 1,490 నుంది విద్యార్థులు ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్ వంటి వివిధ విభాగాలలో డిగ్రీలు పొందడానికి అర్హత సాధించగా, 1,325 మంది విద్యార్థులు వ్యక్తిగతంగా హాజరై. పట్టాలను స్వీకరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 13 మంది విద్యార్థులు బంగారు పతకాలు అందుకున్నారు. గీతం విద్యార్థులు నైతికత విషయంలో రాజీపడకుండా సమాజాభివృఎద్ధికి, దేశ ప్రగతికి కట్టుబడి ఉంటామని యూజ్ బెస్ట్ ఆల్ రౌండర్ వర్ల మైథిలి ఎమ్మకాయం ప్రతిజ్ఞ చేయించగా, పట్టభద్రులందరి తరవున సీజ్ బెస్ట్ ఆల్ రౌండర్ శివకుమార్ శివాంజలి గీతం యాజమాన్యానికి కృఎతజ్ఞతలు తెలియజేశాడు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ నందన సమర్పణలో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ 15న పట్టభద్రుల దినోత్సవంలో గీతం కార్యదర్శి ఎం. భరద్వాజ్, గీతం పాలక మండలి సభ్యుడు హంజా కె మెహది ప్రోవీసీలు డాక్టర్ గీతాంజలి బర్మనాబానే (మెడికల్ సైన్స్ ), ప్రొఫెసర్ కేఎన్ ఎస్ ఆచార్య, డీడీలు ప్రొఫెసర్ కె.శ్రీకృఎష్ణ (సెర్చ్), ప్రొఫెసర్ జగత్తరర్ దాస్(ఫార్మసీ), ప్రొఫెసర్ జానయ్య బండి (హ్యూమానిటీస్), ఆర్కిటెక్చర్ విభూతి సచ్ దేవ్ (ఆర్కిటెక్చర్), ప్రొఫెసర్ రాజు ఫణి పప్పు (మేనేజ్ మెంట్ ),సయ్యద్ అక్బరుద్దీన్ (కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ );పలువురు ఉన్నతాధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత



**మొదటి పేజి తరువాయి :**కిలో హెరాయిన్, 4 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. . నగరంలోని రాజస్థాన్కు చెందిన వ్యక్తులు, వ్యాపారవేత్తలే లక్ష్యంగా విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్ఓటీ, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. ఈ మేరకు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజస్థాన్కు చెందిన నలుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసి.. వారి నుంచి 1,250 గ్రాముల హెరాయిన్ను స్వాధీనం చేసుకున్నామని పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. 7 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు... పెద్ద మొత్తంలో హెరాయిన్ పట్టుబడటం ఇదే తొలిసారి అని తెలిపారు. కేజీకి పైగా హెరాయిన్ స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ. 7 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన డ్రగ్ పెడ్లర్ నేమి చాంద్ భాటితోపాటు నార్పట్ సింగ్, అజయ్ భాటి, హరీష్ సిర్వి, సంతోష్ ఆచార్య అనే నలుగురు నిందితులను అదువులోకి తీసుకున్నామని సీపీ తెలిపారు.వీరంతా రాజస్థాన్ నుంచి బస్లో డ్రగ్స్ తీసుకొచ్చారని సీపీ తెలిపారు.స్వీట్ బాక్సుల్లో పైన స్వీట్స్ పెట్టి.. కింద 250గ్రా. హెరాయిన్ ఉంచి తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్లోనే హెరాయిన్ ఎక్కువగా తయారు అవుతోందని.. ఈ హెరాయిన్ ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని సీపీ అవినాష్ మహంతి చెప్పారు.

# బోనాలు



స్ప్రింగ్ డేల్స్ స్కూల్ సికింద్రాబాద్‌లో విద్యార్థుల బోనాల సందడి చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.
**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఘనంగా మార్ట్ ఫోర్ట్ స్కూల్‌లో విద్యార్థి నాయకుల ఎంపిక కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జహనుమాలోని బాయ్స్ టౌన్ క్యాంపస్‌లో మార్ట్ ఫోర్ట్ స్కూల్‌లో విద్యార్థి నాయకుల ఏంపిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ జోన్ అదనపు డి.సి.పి. జాంగీర్,సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర,కాలపత్తర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్‌లు పాల్గొని విద్యార్థులు అలవర్చుకోవల్సిన నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. చదువులో ఉత్తమ ప్రతిభను కనబర్చిన పూర్వ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులచేతులమీదుగా అందజేశారు. అనంతరం అదనపు డి.సి.పి.మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమ శిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంవల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రూపులకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు తమ ఆటపాటలతో అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుబ్రదర్ ఏడ్వర్డ్ రాజ్,బాయ్స్ టౌన్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ ఏసు ప్రభాకరన్,బాయ్ స్టోన్ ప్రిన్సిపాల్ షావ్‌రెడ్డి,బ్రదర్ డేవిడ్,ఆంటోని, బ్రదర్ కొరియన్ సిస్టర్ కేతరిన్,ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరగా బాణావత్ రాజు జాతీయ గీతాన్ని ఆలపించి,కార్యక్రమాన్ని వందన సమర్పణ గావించారు.

# పాన్‌బజార్‌లో సీలం ప్రభాకర్ 61వ జయంతి



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఈ రోజు పాన్బజార్లో మాజీ కార్పొరేటర్ మరియు టీపీసీసీ మాజీ సెక్రెటరీ సీలం ప్రభాకర్ గారి 61వ జయంతి వేడుకలను హృదయపూర్వకంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు ఆయన జ్ఞాపకాలను స్మరించడానికి కలిసి వచ్చారు. ప్రతిష్టాత్మక అతిథులలో మాజీ పార్లమెంటు సభ్యులు వీ.హెచ్. హనుమంత రావు, కరటే రాజు, ముప్పిడి గోపాల్, నరేందర్, నర్సింగ్ సతీష్, ఆనంద్ బాబు, సింహం, ఒమ్ము, బాలకృష్ణ, తిరుమల్ మరియు రాష్ట్ర బీసీ వైస్ ప్రెసిడెంట్ శశాంక్ పసువులేటి గారు ఉన్నారు. వీరంతా సీలం ప్రభాకర్ గారి జ్ఞాపకాలను స్మరించి ఆయన రాజకీయ సేవలను ప్రశంసించారు. పరివార సభ్యులు నిర్మల, తుము మాధవి, ఉమ, మంజు, అనిత, రతుల్, రిత్విక్, రాకేష్, మరియు సరికా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, సమాజానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీలం అనురాగ్ మరియు శశాంక్ పసువులేటి గారు ప్రసంగిస్తూ, ప్రజల మద్దతుకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు మరియు సీలం ప్రభాకర్ గారి రాజకీయ సిద్ధాంతాలను కొనసాగించడం ఎంత ముఖ్యమో హైలైట్ చేశారు. నా తండ్రి సీలం ప్రభాకర్ గారిపట్ల ప్రజల అభిమానాన్ని చూసి నా మనసుకు ఎంతో ఆనందం కలుగుతోంది, అని ఆయన కుటుంబ సభ్యులలో ఒకరు అన్నారు. ఈ కార్యక్రమం సీలం ప్రభాకర్ గారిపట్ల సమాజం చూపిస్తున్న గౌరవం మరియు ఆదరణను మరోసారి సూచించింది. ఈ వేడుక కేవలం జయంతి మాత్రమే కాకుండా, సీలం ప్రభాకర్ గారి జీవితవు మరియు పనితీరు యొక్క నిరంతర ప్రభావాన్ని స్మరించడానికి ఒక అవకాశంగా నిలిచింది.

# శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు దర్శనం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకుని పూజలు చేశారు. అమెరికన్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇంచార్జ్ దీపాదాస్ మున్సి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి , సనత్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి కోట నీలిమా, ఆలయ ఈవో మనోహర్రెడ్డిలు వారికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బోనాల ఉత్సవ ఏర్పాట్ల గురించి ఈవో మనోహర్రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎక్కడ భక్తులకు ఇబ్బందులు. లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

# పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి : భిక్షపతి యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నూతన కమిటీ సభ్యులు బలోపేతానికి కృషి చేయాలనీ, కలిసికట్టుగా ముందుకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ అన్నారు. శనివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేట కమిటీ మెంబర్లను నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ప్రకటించడం జరిగింది. నిజాంపేట జనరల్ సెక్రెటరీగా శ్రీనివాస్ పోలిశెట్టి, సచిన్ మాలిక్ సెక్రెటరీగా కౌశిక్ నాయుడు, వంశీకృష్ణ, జాయింట్ సెక్రెటరీగా బాబు చౌదరి, బీజేవైఎం ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా గాజుల సుజాతను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలను అనుసరించి నిజాంపేటలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజ్, జిల్లా అధికార ప్రతినిధి చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, ఓబిసి మోర్చా కార్యదర్శి రవి యాదవ్, ఇతర నాయకులు అశోక్ నాయక్, సంతోష్ గౌడ్, ఉదయ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో కురుస్తున్న వర్షానికి అప్రమత్తమైన జిహెచ్ఎంసి అధికారులు

## వాటర్ లాగింగ్ పాయింట్లను క్లియర్ చేస్తున్న మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : వాతావరణ శాఖ హెచ్చరికల జారీ దృష్ట్యా, నగరంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తమై ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. నగర వ్యాప్తంగా శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారుజాము నుండి కురిసిన వర్షంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, స్టాటిక్ బృందాలు రంగంలోకి దిగి నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఆయా అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ఆయా విభాగాల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు వాతావరణశాఖ హెచ్చరికలను నగర ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. వర్షాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నారు. మాన్సూన్ సీజన్ లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటి కప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద నిలిచిన నీరును తొలగించేందుకు 238 స్టాటిక్, 154 మాన్సూన్





ఎమర్జెన్సీ బృందాలను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాటికి తోడు హైడ్రా ద్వారా 30, సిఆర్ఎంపి ద్వారా 29 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు నిరంతరం క్షేత్ర పరిధి లో బాధ్యతాయుతంగా వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు అవకాశం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇంటింటా ఇన్నోవేటర్" కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని,దానిని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చక్కని అవకాశంను కల్పించింది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే ఆవిష్కరణలకోసం ఇదో మంచి అవకాశం. అందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు తగిన విధి విధానాలను తమ వాట్సాప్ ద్వారా పంపించగలరు. ..... ఆవిష్కరణ పేరు, వయస్సు,పాస్ పోర్ట్ సైజు ఫోటో, చిరునామా, మండలం,జిల్లా పేరు,ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణను వివరిస్తూ 100 పదాలలో రాసి పంపాలి. ఆవిష్కరణ ఫోటోలు (4),ఆవిష్కరణ వీడియో (2) నిమిషాలు,పోస్టర్లో ఇవ్వబడ్డ క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్‌చేసి,వాట్సాప్ నెంబర్ 91+9100678543 ద్వారా పంపించగలరు. 3 ఆగస్టు,2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇంటింటా ఇన్నోవేటర్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గృహిణినుంచి పాఠశాల,కళాశాల స్థాయి విద్యార్థులు,విద్యావేత్తలు,ఆవిష్కరణల నైపుణ్యంగలవారు,ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్,రాష్ట్ర బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని,స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో పాల్గొన్న విద్యార్థులు,ఇంటింటా ఇన్నోవేటర్‌కు తగిన అర్హులన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్‌లో దరఖాస్తు చేసుకోడానికి ఏమైన సమస్యలు,సందేహాలు ఉంటే, జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు, సెల్ నెం.7799171299,ఇన్నోవేషన్ మిత్రా వినీత్ సిద్దార్థ సెల్ నెం.8712824996 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు, ఫలహార బండి ఊరేగింపుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



కొంపల్లి మేజర్ న్యూస్ : శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు టింకు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారికి నిర్వహించే బోనాలు, ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని ఆహ్వానిస్తూ.. ఆహ్వాన పత్రికను అందజేశారు.

# బల్దియా జోనల్ కమిషనర్ సమీక్షా సమావేశం

## పాల్గొన్న ఎమ్మెల్యే

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శనివారం బల్దియా జోనల్ కమీషనర్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే ప్రదానంగా బల్కాపూర్ నాలాలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాన్ని తోలగించాలని,ఓపెన్ డ్రైయిన్‌లో మూసివేయాలని,బల్కాపూర్ నాలాకు చెక్ డ్యామ్ జియాగూడ కమేళా,కార్వాన్‌లో పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా జోనల్ కమీషనర్‌తో చర్చించారు. అందుకు జోనల్ కమీషనర్ స్పందించి, సంబంధిత అధికారులను తక్షణమే సమస్యలన్ని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు, బల్దియా అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE CUM XIV AMM
RANGA REDDY DISTRICT
AT HAYATHNAGAR
O.S.NO 559 OF 2024

Between:-
Pochampally Supraja Reddy, W/o P.Venkat Reddy ,D/o Late Pasnoor Narsimha Reddy Aged about 45 years, Occ: Housewife. R/o C-141 mig Phase-2, Near Ganesh Temple,Vanasthalipuram, Ranga Reddy District.
Pasnoor Sushmit Reddy, S/oLate.P. Narsimha Reddy Aged about 41 Years,Occ; Pvt Employee. R/o Plot No.82, Apple avenue colony, Road No.4, Injapur Phase -II, Ranga Reddy District.
….Plaintiffs

AND
1. The Thasildar Abdullapurmet Mandal. Ranga Reddy Dist.
2. All concerned …..Defendants

To,
All Concerned

NOTICE

Please take notice that all the General Public is informed that, the above named Plaintiffs have filed the above suit for declaration of plaintiffs as the Legal Heir of deceased Late. Pasnoor Narsimha Reddy and the same is posted on 19.08.2024, at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons have any objections to declare the plaintiff herein as Legal Heir of Late. Pasnoor Narsimha Reddymake it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as prayed.

SUIT SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Plot No.82, admeasuring 150 sq.yds or 125.41sq. metres, in Survey Nos.127/?,?,128/?,? situated at Injapur Village and Grampanchyath, (Previously Hayathnagar Revenue Mandal) Abdullapurmet Mandal, Ranga Reddy District, and bounded as follows:-
Nort :- Plot No.81 South :- Plot No
West :- Plot No.63,

(BY THE ORDER OF THE HON'BLE COURT)

P. INDIRA PRIYADARSHINI, Advocate,
#101, Mytri Residency, Bagh Hayathnagar,
Hayathnagar Mandal, Ranga Reddy District.

# వల్లబ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను వెంటనే ఆల్వాల్‌కు మార్చాలి

## వల్లబ్ నగర్ సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వల్లబ్ నగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వెంటనే ఆల్వాల్ ప్రజల సౌకర్యార్థం ఆల్వాల్ కు మార్చాలని వల్లబ్ నగర్ ఎస్. ఆర్. ఓ. ముజీబ్ కు బీజేపీ నాయకులు దండుగుల వేంకటేష్ ఆధ్వర్యంలోశుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రజలకు అందుబాటులోకి పాలనను తీసుకురావాలని, పరిపాలన వికేంద్రీకరణ పేరుతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని పాలకులు మాటలేన్ని చెప్పిన అవి నీటిమిది రాతల్లాగే తేలిపోయా యాని అందుకు ఉదాహరణ ఆల్వాల్ మండల కేంద్రం లో ఏర్పాటు చేయవలసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆల్వాల్ కు 17కిలోమీటర్ల దూరంలో ఉన్న వల్లభ నగర్ లో ఏర్పాటు చేయడమే.ఆల్వాల్ మండల పరిధిలోని ప్రజలు భూములను అమ్ముకున్న, కొన్నా రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్టర్ చేసుకోవాలన్నా , వివాహాలను రిజిస్ట్రార్ కార్యాలయం లోరిజిస్టర్ చేసుకొని ధ్రువీకరణ పత్రం పొందాలన్న , సొసైటీ లను రిజిస్ట్రార్ చేసుకోవాలన్నా,ఆల్వాల్ నుండి 17 కిలోమీటర్లు ప్రయానించవలసి రావడం శోచనీయం. దీనితో సమయం వృాఎధాకావడమే కాక ఆర్థికంగా కూడా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రిజిస్టర్ కార్యాలయం నకు అవసరమగు వసతులు లేవని సాకు చూపడం సరికాదని ప్రస్తుతం ఆల్వాల్ లో తహసీధార్ కార్యాలయం అద్దెభవనం లో నడుపడం లేదా, మేడ్చల్ లో, మరెన్నో ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాస్లాయాలకు స్వంత భవనాలు లేవని, అద్దె భవనాల్లోనే నడుస్తున్నవుడు ఆల్వాల్ ప్రజల ఇబ్బందులను దృాఎష్టిలో యుంచుకొని వల్లబ్ నగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ను ఆల్వాల్ కు తరలించి అద్దెభవనంలో నడిపి ప్రజల భాధలు తీర్చవలసిన అవసరం ఉందన్నారు.ప్రతి మండల కేంద్రం లో సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయం ఉన్నవుడు ఆల్వాల్ ప్రజలు ఏం పాపం చేశారాణి ఆయన ప్రశ్నించారు. ఈ విషయం లో రాజకీయాలకతీతం గా పోరాటం చేయాలన్నారు. ఆల్వాల్ ప్రజల సౌకర్యార్థం సబరిజిస్ట్రా కార్యాలయం ఏర్పాటుచేసేవ రకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున్ యాదవ్, ఆనంద్, అజిత్ సాయి, రమేష్ తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి లోని ఏఎన్నార్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన రెడ్డి జాగృాఎతి విస్తృాఎత స్థాయి సమావేశంలో రెడ్డిలలోని పేద రెడ్ల అభివృాఎద్ధి పలు అంశాల పై చర్చించడం జరిగింది. అదేవి. దంగా రెడ్డి జాగృాఎతి రాష్ట్ర స్థాయి జిల్లాల అధ్యక్షులను వివిధ కమిటీల ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రెడ్డి జాగృాఎతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టేముగారి మాధవ రెడ్డి, కొట్టం రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రెడ్డి జాగృాఎతి అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి చేతుల మీద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృాఎతి అధ్యక్షునిగా రెండోసారి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ని తన సేవలను గుర్తించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మరోసారి రెడ్డి జాగృాఎతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు వారికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ కార్మికులకు రక్షణ కల్పించాలి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; నిరంతరం ప్రజలకు సేవలు అందించే విద్యుత్ కార్మికులకు నానాటికి రక్షణ కరువైపోతుందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో గల కార్యాలయం లో యూనియన్ నాయకులు మాట్లాడారు. ప్రైవేట్ మీటర్ రీడర్ సాయి గణేష్ పై అకారణంగా మురళీధర్ అనే యువకుడు దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. అతడిపై ఇప్పటికే యూనియన్ పేరుమీద క్రిమినల్ కేసు పెట్టడం జరిగిందని, దాడిలో గాయపడిన సాయి గణేష్ ని ఎస్పీడిడిసిఎల్ సీఎండీ ఫారిభీ ముషార్రఫ్ అలీ పరామర్శించి న్యాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షా,కార్యదర్శులు కె.ప్రమోదు కుమార్, కె.శ్రీనివాస్, కోశాధికారి కె.లింగం, నజీర్, నవీన్, వసంతలక్ష్మి, ఏడుకొండలు, శ్రీనివాస్,బాబ్జి, బాధితులు సాయిగణేష్, నేతలు భాస్కర్, దుర్గ, యశోద, ఛాయా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలి : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మల్కాజ్గిరి పార్లమెంటరీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐటీ విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో నివాసం వద్ద జనసేన నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు సభ్యత నమోదు కొరకై కార్యచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత దాని వల్ల వచ్చే ప్రయోజనాలు వివరించారు. అదేవిధంగా ఈ సభ్యత్వాన్ని తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏవిధంగా తీసుకువెళ్లాలి తద్వారా తెలంగాణలో మన జనసేన పార్టీ బలపడుతుంది అని సూచించారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లి వీలైనంత ఎక్కువ సభ్యత్వాలు చేయాలని సూచించారు. అనంతరం ఐటి కోఆర్డినేటర్ మిరియాల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉపయోగించిన అప్లికేషన్ కంటే కొత్తగా రూపొందించిన సభ్యత్వ అప్లికేషన్ బాగా సులభతరమైనది చెప్పారు. అలాగే పార్టీ క్రియాశీల సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరిని కూడా గౌరవిస్తుందని చెప్పారు. అనంతరము జనసేన పార్టీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి మండలి దయాకర్ , కుత్బుల్లాపూర్ జనసేన పార్టీ ఇంచార్జ్ నందగిరి సతీష్ , శేర్లింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి, కాకుమాను లక్ష్మణ్ రావు పార్టీ బలోపేతంకై తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినిటి ప్రసాద్, వేముల మహేష్ , అడబాల షణ్ముఖ , వులగం సుబ్బ , ఆవుల రంగబాబు , నూకల మల్లేశ్వరరావు , పసుపులేటి ప్రసాద్ , వీర మహిళలు హిందూమతి , ద్రాక్షాయిని మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# పార్లెంటులో బీసీ బిల్లు పెట్టాలి

## తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య డిమాండ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని, బీసీల సమస్యలపై పార్లమెంట్లో గలం విప్పాలని కోరుతూ శనివారం మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రధానంగా బీసీల డిమాండ్ల సాధన కోసం పార్లమెంటులో గళం విప్పాలని వెంటనే దేశవ్యాప్తంగా బిసిల కులగణన చేపట్టాలనే పది సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. 2) కేంద్రం లో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని 3) బిసిల పైన ఉన్న క్రిమిలేయర్ విదానాన్ని ఎత్తి వేయాలని.. 4) బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల లో రిజర్వేషన్లు అమలు చేయాలని, 5) కేంద్రం లో బిసిలకు ప్రత్యేక బడ్జెట్ పెట్టీ కుల వృాఎత్తులను అదునీ కరించాలని, 6) బీసీ విద్యార్థుల ఫెలోషిప్ కేవలం దేశవ్యాప్తంగా కేవలం 300 మందికి మాత్రమే ఇస్తున్నారు వీటి సంఖ్య 3 లక్షల వరకు పెంచాలని,, 7) మహిళా బిల్లులో బీసీ మహిళల సబ్ కోట ఇవ్వాలని 8) ఎస్సీ,ఎస్టి మాదిరి బిసిలకు బీసీ యాక్టు తీసుకు రావాలని.. 9) బిసిలకు చట్ట సభల్లో జనాభా దామాషా పద్ధతిలో అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని.. 10)బడ్జెట్ లో 50 శాతం నిధులు బిసిల కోసం నిధులు కేటాయించాలని, ప్రధాని మోడీని ఒప్పించి బిసిల రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో పెట్టే విధంగా కృాఎషి చేయాలని వినతి పత్రంలో పొందుపరిచినట్లు ఆయన వివరించారు.అప్పుడే బిసిలు భారతీయ జనతా పార్టీ నీ నమ్ముతారని లేకుంటే బిసిలు బీజేపీని నమ్మరని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీసీ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భైరు శేఖర్,బీసీ యువజన నేత శ్రీనివాస్,స్వర్ణ కారుల సంఘం నాయకులు అనంత చారి తదితరులు పాల్గొన్నారు.

# సంఘాలు వేరైనా సమస్య ఒక్కటే

- సమిష్టిగా పోరాడుదాం సమస్యలు పరిష్కరించుకుందాం
- నేటి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మహా ధర్నాను విజయవంతం చేద్దాం
- ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవాధ్యక్షులు అందోజు సత్యం చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో నిత్యం సమస్యలతో పోరాడుతూ ఉపాధి కరువై జీవనం సాగిస్తున్నది విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘంలోని కులవృాఎత్తులను కొనసాగిస్తున్న కమ్మర, వడ్రంగు లులేనని సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవాధ్యక్షులు అందోజు సత్యం చారి ఆవేదన వ్యక్తం చేశారు. అటు ప్రభుత్వాలు ఆదుకోక కులవృాఎత్తులు సన్నగిల్లి పని లేక ఆదాయ వనరులు కనుమరుగై సహాయం కోసం ఎదురుచూడాల్సిన నిస్సాహాయ స్థితిలో నేడు మనం ఉన్నామని అన్నారు. ప్రభుత్వాలకు ఎన్నికల సమయంలోనే ఓటు కోసం మనం మన సమస్యలు గుర్తుకొస్తాయని, అవసరం తీరినంక పట్టించుకునే నాథుడు ఉండరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలని నిలదీసే తత్వం లేకనే మన సంఘాలు వెనకబడి పోతున్నాయని అన్నారు. సంఘటిత పోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. ప్రభుత్వాలు ఏర్పడడానికి కీలకపాత్ర పోషించే విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘానికి ఇప్పటివరకు ప్రభుత్వాలు కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం మన పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిన్న చూపుకు నిదర్శనం అన్నారు. అందుకే నేడు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేసుకుని ప్రభుత్వానికి సవాలుగా నిలుద్దామని పిలుపునిచ్చారు. సంఘం కుటుంబ సభ్యులంతా నేడు జరగబోయే విశ్వకర్మ మను మయ సంఘం మహా ధర్నా కార్యక్రమానికి స్వచ్ఛందంగా విచ్చేసి మన బాధలు ఏమున్నాయో మనకి ఏమి కావాలో ఈ వేదిక ద్వారా ప్రభుత్వానికి తెలియ జేద్దామన్నారు. విశ్వబ్రాహ్మణులు తలుచుకుంటే ప్రభుత్వాలని శాసించగలమని నిరూపిద్దాం. మన సమస్యల పరిష్కారం కార్పొరేషన్ తోటే సాధ్యం, అది ఏర్పడేదాకా పోరాటం ఆగదనీ ఈ వేదిక ద్వారా స్పష్టం చేద్దాం. సంఘానికి సంబంధం లేదు అందరూ మనవాళ్లే సంఘాలు ఎన్ని ఉన్నా సమస్య ఒక్కటే ఆ సమస్య కై పోరాటమే ఈ ధర్నా చౌక్ లో మహాధర్నా ముఖ్య ఉద్దేశమని అందోజు స్పష్టం చేశారు.

## భారీ మెజార్టీతో గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు

- ఎంపీ కొండవిశ్వేశ్వర్ రెడ్డి
- బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి : జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని హామీలపై, సమస్యలపై ప్రజల తరవున పోరాటం చేద్దాం : రవికుమార్ యాదవ్





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ క్రిస్టల్ గార్డెన్స్ లో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి(అర్బన్) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్రావు, కో కన్వీనర్ మణి భూషణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ,నరేష్ ,నరేందర్ రెడ్డి , ప్రేమ్ మహేందర్ రెడ్డి , రవీందర్ గౌడ్ , పవన్ సీనియర్ నాయకులు అశోక్ ,ప్రభాకర్ యాదవ్, నాగేశ్వర్ గౌడ్ ,వసంత్ యాదవ్ రామరాజు , బుచ్చిరెడ్డి,అరుణ్, నవతారెడ్డి , వినయ, సి.హెచ్ స్రవంతి, వరలక్ష్మి,గీతా రెడ్డి, పద్మ, వెంకట్, అజిత్, కేశవ్,విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ముందుగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని, అంతేకాకుండా ప్రతి ఒక్క డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనను భారీ మెజార్టీతో గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు సభాముఖంగా కృాఎతజ్ఞతలు తెలిపారు.

భారతదేశ ఖ్యాతిని పెంపొందించడానికి మోడీ నిరంతరం కృాఎషి చేస్తున్నారని వారి శ్రమ,పట్టుదలతోనే సాధ్యం కానీ గొప్ప గొప్ప పనులు సుసాధ్యం అయ్యాయని అన్నారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ 1, రాజకీయ తీర్మానం 2,జిహెచ్ఎంసి సమస్యలపై తీర్మాన 3,ఇందిరమ్మ ఇండ్లపై తీర్మానం 4,రేషన్ కార్డులు, 5,మహిళా తీర్మానం, సంతాప సభలు 6,మండల కార్యవర్గ సమావేశాలు ఎలా జరువుకోవాలో పలు విషయాలపై చర్చించుకుని ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రజా పోరాటం చేయాలనీ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవాలంటే నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం లేకుండా ఈర్ష బేదాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా పని చేసినట్లయితే నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీ రావడానికి కృాఎషిచేసిన ప్రతి ఒక్కరికి హృా ఎదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా మోర్చా యువ మోర్చా డివిజన్లో వారి అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నేడు గురుపౌర్ణమి సందర్భంగా మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానములో ప్రత్యేక పూజలు



అల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ సర్కిల్ వెంకటావురం డివిజన్, డైరీఫామ్ రోడ్, కానాజీగూడ,సికింద్రాబాద్ లో స్థాపించిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నేడు గురూపౌర్ణమి ని వురస్కరించుకొని ప్రత్యేకవుజాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థపకులు మొతకూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారి దర్శనం గావించుకొని తీర్థ ప్రశాదాలు స్వీకరించి స్వామివారి కృాఎపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. నేడు గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కార్యాక్రమాల వివరాలు. నేడు ఆదివారం గురు పౌర్ణమి ఉదయం 5.00గంటలకు ఆదిపరాశక్తి వురుష రూపమే మరకత గణపతిగా, స్త్రీ రూపమే శ్రీ మహాలక్ష్మిగా విశ్వమంతా వ్యాపించిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన మరకత శ్రీ లక్ష్మి గణపతి వారి అనుగ్రహం కోసం, భూమండలం అంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని సర్వ దుఃఖ నివారణకు, విశ్వ శాంతి కై, సస్యాధిపతియైన మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి 32 ఔశాధిక్రుత ద్రావ్యాలతో,3000 వేళ కొబ్బరి బొండాలా నారికేలాజాలంతో విశేషాలు అభిషేకం నిర్వహించబడును. ఉదయం 6.00 గం.లకు దేవాలయములో మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికీ 3000 కొబ్బరి బొండాల★ నారికేళ జలముతో సర్వ దుఃఖ నివారణార్ధం, సకల సంపద సిధ్యర్ధం, లోక కళ్యాణార్ధం విశ్వశాంతి కొరకు విశేష అభిషేకం★ నిర్వహించబడును. భక్తులు తమ స్వహస్తాలతో కొబ్బరి బోండాలను అందించి స్వామి వారి నారికేళ జల విశేష అభిషేక సేవకు వాలంటీర్లు గా రావాలని ఆహ్వానిస్తున్నాము. 9.00 గంటలకు మొదకములు, తామర, మల్లెవూలతో, అష్టవిధ ద్రవ్యములతో, లక్ష్మి గణపతి మూలమంత్ర హావాహనము, దుర్గా, శ్రీ సూక్తపూర్వక మహాలక్ష్మి హోమం నిర్వహించబడును. మరకత శ్రీ లక్ష్మి గణపతి 3000 కొబ్బరి బొండాల నారికేల జలముతో అభిషేకము, హోమాలు, చేయించడం ద్వారా సకల దోషాలు, నశించి ఆయురారోగ్య, ఐశ్వర్య, ఉద్యోగ, వ్యాపారభివృాఎద్ధి చేకూరుతాయి. విద్య, విదేశీయానా, వివాహ, అన్యోన్య దాంపత్యం, వంశభివృాఎద్ధి కలిగి తరతరాలు సకల శుభాలను పొందుతారన్నారు. అన్నదానం, భూధానం లో పాల్గొన్న భక్తులు రషీదు తీసుకోని 80గ్ సౌకర్యం వినియోగించుకోగలరు. పూజా కార్యక్రమం లో నూత్య అన్న దాణం లో, భూధానం లో పాల్గొనుటకు సంప్రదించు నంబర్లు. 9550317277,9949060885.

## ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలి : కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రకృాఎతిని ప్రేమించడం, ప్రకృాఎతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ పిలువునిచ్చారు. శనివారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్కూల్ మేనేజ్మెంట్ వారు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలను నాటి, పర్యావరాన్ని పరిరక్షించు కోవాలన్నారు. కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చని చెట్లు ఎంతో అవసరమన్నారు. వాటిని సంరక్షించుకోవాలన్నారు. గ్రీన్ డే సెలబ్రేషన్స్ ను నిర్వహించినందుకు పాఠశాల మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినీ అరవింద్, అకాడమిక్ డైరెక్టర్ అబ్దుల్ కయుమ్ , కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయురాళ్లు పద్మజ, కృా ఎష్ణవేణి, రమ్యశ్రీ, జ్యోతి, మౌనిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పలు వినతులు సమర్పించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలను లేకుండా చేయాలన్నదే తన ద్యేయమని అన్నారు. ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమాచారం అందిస్తే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## శ్రీ చైతన్య నాగోల్ బ్రాంచ్‌లో గ్రీన్ ఇండియా మిషన్ వేడుకలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ చైతన్య నాగోల్ బ్రాంచ్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియామిషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.టి గోదాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన సి.ఐ సుధీర్‌కృష్ణ మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు శ్రీ చైతన్య నాగోల్ బ్రాంచ్ బృందాన్ని అభినందించారు. ఎస్.ఐ రమేష్ మాట్లాడుతూ సమాజం గురించి విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్ధులలో సామాజిక స్పృహ కలిగించే విధంగా స్మార్ట్ లివింగ్ రూపొందించారని దిల్‌సుఖ్‌నగర్ ఎ.జి.యం సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినే టర్ రఘువంశీ, ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోదాదేవి, డీన్ చైతన్య, ఎ.ఓ క్రాంతిబాబు, ప్రైమరీ ఇన్ ఛార్జ్ సుధారాణి, ప్రి ప్రైమరీ ఇన్‌చార్జ్ సురేఖ, విద్యార్థులు, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఆల్ న్యూ సాంసంగ్ గాలక్సీ ఫోల్డ్ అండ్ జెడ్ ఫ్లిప్ సిక్స్ యొక్క గ్రాండ్ ఆవిష్కరణ



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : ఎలక్ట్రానిక్స్ ఆల్ న్యూ శామ్సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 జెడ్ ఫ్లిప్ 6 యొక్క గ్రాండ్ ఆవిష్కరణను హోస్ట్ చేసింది. హైదరాబాద్లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్లో శామ్సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 జెడ్ ఫ్లిప్ 6 లాంచ్తో నటి మన్నారా చోప్రా గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్లోని కెపిహెచ్బిలో బజాజ్ ఎలక్ట్రానిక్, నెక్సస్ ఎలక్ట్రానిక్లో సాంసంగ్ గాలక్సీ జెడ్ ఫోల్డ్ సిక్స్ అండ్ సాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 ఆవిష్కరణ కార్యక్రమంలో నటి మన్నారా చోప్రా, అఖిలేష్ మార్కెటింగ్ హెడ్ సౌత్ గౌరవ్ డే కీ అకౌంట్స్ మేనేజర్ సాంసంగ్ బాలాజీ సెటేషన్ సాంసంగ్ మరియు నాజర్ అహ్మద్ కేటగిరీ హెడ్ బజాజ్ ఎలక్ట్రానిక్స్.

# వినోదం కోసం వచ్చే ప్రేక్షకులకు అన్న సౌకర్యాలు కల్పించాలి

## ఆల్వాల్ శ్రీ లక్ష్మి కళా మందిర్ డిటియస్ టాకీస్‌లో తనిఖీలు నిర్వహించిన ఉప కమిషనర్




ఆల్వాల్, మేజర్ న్యూస్ : చలన చిత్రాలను చూచి వినోదం పొందెందుకు టాకీస్ లకు వచ్చే ప్రేక్షకులకు వినోదన్ని పంచేందుకు ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటిస్తూ అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆల్వాల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి యాజమాన్యానికి సూచించారు. జి హెచ్ ఎమ్ సి., కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన అధికారులతో కలసి శనివారం ఉదయం ఆల్వాల్ లో ఉన్న ఏకైక థియేటర్ శ్రీ లక్ష్మి కలామందిర్ ను తనిఖీ చేశారు. నిబంధసనలను పాటించని సినిమా టాకీస్ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు , తీసుకోవడమే కాక సినిమా టాకీస్ ను సిజ్ చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఆక్రమిత స్థలం పార్కింగ్ కు బోర్డు ఏర్పాటు,ఆహారం కేంద్రాలు, అనుకోకుండా అగ్ని ప్రమాదం సంబవించినవుడు ఉపయోగించేందుకు ఫైర్ సేఫ్టీ పరికరాల ఏర్పాటు.,భవనానికి అనుమతి, ఆస్తి పన్నులు, పిర్యాదులకు బాక్స్ ఏర్పాటు, పరిశుభ్రంగా మూత్ర శాలలు మరుగుదొడ్ల ఏర్పాటు,వంటి అంశాలను పరిగణలోకి తీసుకోని ప్రత్యక్షంగా, పత్రాల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ. సి. పి., సాంబయ్య, ఏ. ఎమ్. సి. నర్సిహ్మా రెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి కాంత్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి రాజేందర్ గౌడ్, ఎస్. ఎస్. ప్రభాకర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాలి

## పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు



సైఫాబా ద్/మేజర్ న్యూస్ : లంగాణ రాష్ట్ర సాధన లో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన, రాష్ట్ర జనాభాలో 23శాతం ఉన్న దలితులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాలని, అందులో నేటి వరకు రాజకీయ అధికారం పొందని ఎస్సీ కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మాల మహనాడుజాతీయ అద్యక్షుడు పబ్బతి శ్రీ కృాఎష్ణ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరుల స్తూపం వద్ద ఆయన మాట్లాడుతూ, గతంలో గిరిజన గ్రామ పంచాయతీల మాదిరిగా ఎస్సీల కు గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేస్తే రాజకీయ అవగాహన పెరుగుతుందని వారి సమస్యల పట్ల వాళ్లకు పరిపూర్ణమైన ఆవగాహన ఉండటం వల్ల దలిత ప్రజలు అన్ని రకాలుగా అభివృాఎద్ధి చెందే అవకాశాలు రాజంగ పరంగా ఉంటాయని. ఇదే విషయం గతంలో మాల మహనాడు హైదరాబాద్ లో అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పని సరిగా దలిత గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, అదే సమ్మయంలో మాలల జనాభాను తక్కువ చూపించే కుట్ర జరుగుతున్నదని మాలమహనాడు అనుమానం వ్యక్తం చేస్తుందన్నారు ఈ వియషంలో ప్రభుత్వం నిష్పాక్షికంగా కుల గణన చేయాలని జాతీయ్ మాల మహానాడు డిమాండ్చేస్తోందని శ్రీ కృాఎష్ణ విజ్ఞప్తి చేశారు.

# నాట్యగురు అంజుబాబుకు అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రముఖ కథక్ నాట్య గురు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు ఎర్రంశెట్టి అంజుబాబుకు అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. గత ఐదు దశాబ్దాలుగా కథక్ నాట్యంలో చేస్తున్న విశేష సేవలను గుర్తించి అమెరికా మేరీల్యాండ్ లోని సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ 2023వ సంవత్సరానికి భారతదేశం నుంచి అంజుబాబును ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం ఆ యూనివర్సిటీ ట్రస్టీ డాక్టర్ ఎల్విస్ విలియం నుంచి ఉత్తర్వులు అందినట్లు అంజుబాబు తెలిపారు. ఈ నెల 24న ఢిల్లీలో జరగనున్న ప్రత్యేక కాన్వకేషన్ లో ఆయనకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేయనున్నారు. గత ఏడాది ముంబై లో బిగ్ బి అమితాబ్ బచ్చన్ కు ప్రదానం చేశారు. ఉత్తరాది శాస్త్రీయ కథక్ నాట్యాన్ని దక్షణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రాచుర్యం కల్పించిన తొలి నాట్యగురువుగా అంజుబాబు ప్రసిద్ది పొందారు. గత 37 ఏళ్ళుగా ప్రతి యేటా అంతర్జాతీయ నృాఎత్య దినోత్సవం రోజున హైదరాబాద్ లో జాతీయ స్థాయి కళాకారులతో నృాఎత్యోత్సవాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన శిష్యులు వివిధ దేశాల్లో స్థిరపడి ప్రదర్శనలు ఇస్తున్నారు. అమెరికా, లండన్, మలేషియా, సింగపూర్ తదితర దేశాల్లో కథక్ శిక్షణా శిబిరాలు నిర్వహించి ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. అమెరికా యూనివర్సిటీ తనను గుర్తించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు అంజుబాబు సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు సాయిబాబా క్షీరాభిషేకం



శ్రీ షిరిడి సాయిబాబా మందిరం (సికింద్రాబాద్)లో ఈనెల 21న శ్రీసాయిబాబా క్షీరాభిషేకం నిర్వహిస్తున్నారను. అన్నదానం కూడా ఉంటుందని మందిరం నిర్వాహకులు తెలిపారు. మహేశ్వరరావు,విద్యలక్ష్మి, శ్రీనివాసరావు, అమరజ్యోతి శ్రీసాయిబాబా క్షీరాభిషేకం నిర్వహిస్తారు. 25న రక్తదానం కార్యక్రమంలో రక్తదాతలు పాల్గొనాలని ఆలయ మేనేజింగ్ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# విజేత



సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో డ్యాన్స్ మ్యూజిక్ పోటీలు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగసంఘాలనేత, తెలంగాణఉద్యమకారుడు పద్మాచారి హాజరై విజేతలను అభినందించారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# ఐఐటీ జామ్‌లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థిని రీతి దత్తా



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని బీఎస్సీ స్టాటిస్టిక్స్ విద్యార్థిని రీతి దత్తా చౌధురి ఎమ్మెస్సీలో ప్రవేశం కోసం నిర్వహించిన ఐఐటీ జాయింట్ అడ్మిషన్ టెస్ట్ లో 333 అఖిల భారత ర్యాంక్ సాధించింది. దీనితోపాటు,సీయూఈటీ పీజీ పరీక్షలో కూడా ఆమె ప్రతిభ కనబరిచి, మనదేశంలోని అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి మార్గం సుగమం చేసింది. రీతి యొక్క అత్యుత్తమ ప్రదర్శన హైదరాబాద్ విశ్వవిద్యాలయం (15వ ర్యాంకు), బనారస్ హిందూ విశ్వవిద్యాలయం,పాండిచ్చేరి విశ్వవిద్యాలయం (10వ ర్యాంకు), తమిళనాడు లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (1వ) ర్యాంకు)తో సహా అగ్రశ్రేణి సంస్థలలో ఆమెకు సీట్లను సంపాదించి పెట్టింది. ఇది ఆమె విద్యా నైపుణ్యాన్ని ఎత్తిచూపడమే గాక, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితశాస్త్ర విభాగం అందిస్తున్న అత్యుత్తము విద్యకు కూడా నిదర్శనంగా నిలుస్తోంది. గీతం విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల నుంచి తనకు లభించిన అమూల్య ముద్దతు, మార్గదర్శకత్వానికి రీతి దత్తా కృాఎతజ్ఞతలు తెలియజేశారు. 'నా' ఆధ్యాపకుల తిరుగులేని ముద్దతు, మార్గదర్శనం లేకుండా ఈ విజయం సాధ్యం కాదు. వారి అంకితభావం, ప్రోత్సాహం నా విద్యా ప్రయాణానికి మూలస్తంభంగా ఉన్నాయి. నా లక్ష్యాల కోసం శ్రద్ధగా పనిచేయడానికి నాకు శక్తినిస్తాయని ఆమె పేర్కొన్నారు. మంచి ర్యాంకు సాధించిన రీతి దత్తాను గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు ప్రశసించారు.

### ఇండియన్ ఆయిల్ జైలు ఖైదీలు, జువెనైల్ కోసం ప్రిజన్ టు ప్రైడ్ దశ 8, నయీ దిశా - స్మైల్ ఫర్ జువెనైల్ ఫేజ్ 5 ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైదీలు, బాల నేరస్తులలో పరివర్తన ప్రయత్నంలో భాగంగా ఇండియన్ ఆయిల్ 'పరివర్తన్ – ప్రిజన్ టు ప్రైడ్' ఎనిమిదో దశను, 'నయీ దిశ – స్మైల్' ఐదో దశను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ దశలో ఇండియన్ ఆయిల్ 22 జైళ్లు, జువైనల్ హోమ్లలో వెయ్యి మందికి పైగా వ్యక్తుల జీవితాలను స్పృాఎశించనున్నామని తెలిపారు. ఈ రోల్ అవుట్తో ఇండియన్ ఆయిల్ 23 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలలో 15 మహిళా బాల్య కేంద్రాలతో సహా 150 సంస్థలలో 7300 మంది ఖైదీలు, బాల్య జీవితాల్లో స్పోర్ట్స్ కోచింగ్, పరికరాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 'పరివర్తన్', 'నయీ దిశ' ద్వారా కొత్త జీవితంలోనికి అడుగు పెట్టేందుకు ఖైదీలకు రెండో అవకాశాన్ని అందించడానికి క్రీడలను సద్వినియోగం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలు ఇండియన్ ఆయిల్ 'నేషన్ ఫస్ట్'కు ఉదాహరణగా ఉన్నాయన్నారు. ఇండియన్ ఆయిల్ 'ఉమీద్ – ఏ హోప్' ప్రాజెక్ట్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖల సహకారంతో ఇప్పటికే 53 ఇంధన స్టేషన్లను ప్రస్తుత, మాజీ ఖైదీలచే నిర్వహించబడుతున్నామని తెలిపారు. 2023లో చికాగోలో జరిగిన చెస్ ఫర్ ఫ్రీడమ్ కాన్ఫరెన్స్లో వరల్డ్ చెస్ ఫెడరేషన్ కూడా దీనిని గుర్తించింది. ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్యకు ప్రపంచ చెస్ సమాఖ్య 'ఫ్రెండ్ ఆఫ్ ఫిడే' అనే ప్రతిష్టాత్మక బిరుదును అందించింది. ఈ అవార్డు భారతదేశంలో సామాజిక పరివర్తనకు సాధనంగా చెస్ ఫర్ ఫ్రీడమ్ ప్రోగ్రామ్, క్రీడలను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ విలువైన సహకారాన్ని గుర్తిస్తుంది. పరివర్తన్–ప్రైజన్ టు ప్రైడ్ కార్యక్రమం ఆగస్టు 15, 2021న ప్రారంభించబడింది. అయితే, మొదటి దశ నయీ దిశ – స్మైల్ ఫర్ జువెనైల్ జనవరి 26, 2023న ప్రవేశపెట్టబడింది.



గత ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని గోలనాక కార్పొరేటర్ దూసరి లావణ్య గుర్తు చేశారు. శనివారం డివిజన్ లోని పలువురు హిందూ, ముస్లిం లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిది నుండి అరివుద్దన్, మణెమ్మలకు వారి జబ్బుల కారంగా 60,వేల చొప్పున. మాజీ ఆర్థిక మంత్రి టీ హరీష్ రావు చొరవతో అందుంచడం జరిగిందని. హైదరాబాద్,అంబర్ పేట,నియోజకవర్గం నాయకులు దూసరి శ్రీనివాస్ వెల్లడించారు.

# "మన ఇల్లు- మన కూరగాయలు" పథకానికి బ్రహ్మరథం పట్టిన జంట నగరవాసులు

**▶▶ ఇంటి అవసరాలకోసం ఫ్రెష్ కూరగాయల వినియోగానికి మిద్దె –ఇంటి ఆవరణలో కూరగాయల సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత**

**▶▶ అర్బన్ ఫార్మింగ్‌కు విశేష ఆదరణ–ఈసాగువల్ల నిత్యం ఫ్రెష్ కూరగాయల తక్కువ ధరకే లభ్యం– కమిషనర్ యాస్మీన్ బాషా**













సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఉద్యాన శాఖ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన "మన ఇల్లు- మన కూరగాయలు"అనే పథకంకు జంట నగరవాసులనుంచి విశేష స్పందన వస్తోంది. అందుకుగాను ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మిన్ బాషా ఈ పథకాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకుగాను తనవంతు కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా ఈ పథకం గతంలో జంట నగరంకే పరిమితం కాగా, దశలవారిగా ఈ పథకాన్ని ఉద్యాన శాఖ అధికారులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎంతో బృహత్తరంగా చేపట్టి అమలు చేస్తున్నారు. ప్రధానంగా మిద్దెలమీద,ఇంటి ఆవరణల్లో సాగు చేసే పద్ధతులు,ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గురించి,వీటిని సాగుపరిచేందుకు ఆసక్తిగల వారికి ప్రత్యేకంగా శిక్షణతోపాటు, అవగాహన సదస్సులు నిర్వహించి,వారికి తగిన హితోపదేశం చేస్తున్నారు. ప్రధానంగా ప్రారంభంలో జంట నగర కాలనీవాసులకు,కాలనీ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణను ఇవ్వడంతో, వారికి కావల్సిన కూరగాయలను,ఆకు కూరలను ప్రత్యేకంగా మిద్దె/ఇంటి ఆవరణలో సాగుచేసేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని రాష్ట్ర ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మీన్ బాషా తెలిపారు. ఆ పథకాన్ని రాష్ట్రంలో మరింత దిగ్విజయంగా నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 400 గ్రాముల కూరగాయలు,పండ్లను ఆహారములో తప్పనిసరిగ్గా తీసుకోవల్సిన అవసరం ఉండడంతో,ప్రస్తుతం వీటిని మిద్దెలమీద,ఇంటి ఆవరణలో సాగు చేయడంవల్ల కరోనాలాంటి మహమ్మారినుంచి బయటపడేందుకు ఈ ఆకు కూరలు,కూరగాయలు,పండ్ల సాగు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్లు,ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా,ప్రజలకు కావల్సిన కూరగాయలను ఏకంగా ఇంటి మిద్దె/ఇంటి ఆవరణలోనే తక్కువ ధరకే కొంతవరకు సాగు చేసుకోవచ్చుని ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మీన్ బాషా చెబుతున్నారు.

**రసాయనాలకు ఫుల్ స్టాప్– సేంద్రీయ ఆకు కూరలకు–కూరగాయలకు ప్రాధాన్యత**

ప్రస్తుతం కూరగాయల సాగు ఏవిధంగా ఉందంటే,రసాయన మందు,పురుగు మందు ఆవశేషాలు లేని నాణ్యమైన,తాజా పోషక విలువలు కలిగిన కూరగాయలు,పండ్లను సేంద్రీయ విధానంలో పెంచుకోవచ్చుని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంటివారందరికి కావల్సిన ఆకు కూరలను సంవత్సరం పాటు,వారి వారి అభిరుచులకు అనుగుణంగా ఇతర కూరగాయలనుకూడా పెంచుకోవచ్చంటున్నారు. ఇంటి ఆవరణలో,ఇంటి మిద్దెలమీద కూరగాయలను సాగు చేయడంవల్ల, ఆ కుటుంబ సభ్యులందరు నిత్యం మానసిక ఉల్లాసంగా,శారీరక వ్యాయామంలాంటి లాభాలను చేకూరతాయని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. మిద్దె తోటల్లో కుటుంబ సభ్యులకి కావల్సిన పాల కూర,మెంతికూర,చుక్క కూర, తోటకూర,బచ్చలి,గొంగూర,పొన్నగంటి,కొత్తిమీర,పుదీనా,చుక్క కూర, కరివేపాకు, మునగ,ఎర్ర తోటకూర,గంగబాయలు వంటి ఆకు కూరలను అధిక శాతం సాగు చేసుకుంటున్నారు. అదేవిధంగా వంకాయ,బెండ కాయ,టమాట,గోరు చిక్కుడు, క్యాబేజీ,కాలీ ఫ్లవర్,క్యాప్సికం,మిరపలాంటి కూరగాయలను సాగుచేసుకుని,నిత్యం ఫ్రెష్ కూరగాయలను,ఆకు కూరలను వినియోగించుకుంటూ,సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేందుకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుందని కమీషనర్ యాస్మిన్ బాషా తెలిపారు. తక్కువ ఖర్చుతో,నిత్యం తాజా కూరగాయలు,ఆకు కూరలను భుజించేందుకు ఈ విధానం ఎంతో దోహదం చేస్తుందన్నారు.

**మానసిక ఉల్లాసానికి – విభిన్న పూల చెట్లు స్వచ్ఛమైన వాతావరణానికి నాందీ....**

ఇంట్లోని పూజ గదుల్లో దేవుళ్ళకు కావల్సిన విభిన్న రకాల పూలను సాగు చేసేందుకుకూడా ఈ పథకంలో ఉద్యాన శాఖ అధికారులు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు. అంతేగాక కాలుష్యంను వెదజల్లుతున్న జంట నగరంలో కాలుష్యంబారినుంచి బయటపడి, స్వచ్ఛమైన గాలితోపాటు,ఉల్లాసభరితమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా విభిన్న పూల చెట్ల సాగుకు ప్రాధాన్యతను కల్పిస్తున్నారు. ప్రధానంగా గులాబి,మల్లే,మల్లెలోకూడ వివిధ రకాలైనటువంటి సన్నజాజి,విరజాజి,డబుల్ మల్లె,మందార,లిల్లీ,శంకు పుష్పి,తామర,కలువ,ఆర్కిడ్స్,సీతమ్మ జడ,దాలియా, అజైలియాలాంటి పూల చెట్లను అధికంగా నగరవాసులు సాగు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ పూల చెట్లను గృహ అలంకరణ,పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకునికూడ ప్రతి ఒక్కరు తమ ఇళ్ళల్లో గాలిని శుద్ధి చేసేందుకుగాను అధికంగా "ఇండోర్ ప్లాంట్స్"ను పెంచేందుకు అధిక శ్రద్ధను తీసుకుంటున్నారని కమీషనర్ యాస్మిన్ బాషా తెలిపారు. ఇందులోనే స్నేక్ ప్లాంట్స్,మాన్సర్టర్ ,చైనీస్ మనీ వాటిని, ఆవుట్ డోర్ మొక్కల్లో ప్రధానంగా అరికా పాము,మనీ ప్లాంట్,డ్రెస్సినా,ఆస్పరస్,కొలకేషియా,అల్ఫినియా,ఆగేవా లాంటి వాటినికూడ నగరవాసులు పెంచడంలో అధిక శ్రద్ధను కనబరుస్తున్నారు.

**గ్రామాల్లో ఉండే పండ్ల చెట్లను ఇంటి మిద్దెలపై సాగుచేసి సత్తా చాటుతున్న నగరవాసులు**

వాస్తవానికి పండ్ల చెట్లను పెంచడం అనేది చాలా కష్టంతో,ఈ మొక్కలను పెంచడంలో నగరవాసులు చాలా తక్కువ శ్రద్ధ వహిస్తుంటారు. పండ్ల మొక్కలను ఇంటి మిద్దెలమీద సాగు చేయడం అంటే అంతా ఆశామాషీకాదు సుమా!.....ఏందుకంటే....పండ్ల మొక్కకు పూల,కాత దశ చేరుకోడానికి ఏక్కువ సమయం పడుతుంది. అందుకే అత్తి, బొప్పాయి,స్ట్రాబెరీ,జామ, మామిడి,ఆపిల్ బేర్, దానిమ్మ,నిమ్మ,నారింజ,మల్బరీ,సీతాఫలం,డ్రాగన్ ఫ్రూట్‌యేగాక యాంటీ క్యాన్సర్స్ ఫ్రూట్ అయినటువంటి నోని, లక్ష్మణ్ ఫలంకూడ ఇంటి మిద్దె తోట్లపైన కూడ చాలా విజయవంతంగా సాగు చేసేందుకే ఉద్యాన శాఖ అధికారులు తమవంతు కృషి చేస్తున్నారు.

**ఔషధ మొక్కలనుసైతం సాగు చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత.....**

ఔషధ మొక్కలైన కలబంద,కామాక్షి,బ్రహ్మి,తిప్పతీగ,తులసీ,నల్ల పసుపు,నల్లేరు, వావిలి,లెమన్ గ్రాసు,జిరేనియం,పామారోజా,లావెండర్,మరువం వంటి మొక్కలనుకూడా తమ తమ అభిరుచులకు తగ్గట్లుగానే సాగు చేసేందుకు ఎంతో దోహదం చేస్తోంది. సుగంధ ద్రవ్య పంటలు అయినటువంటి అల్లం,వెల్లుల్లి,ఉల్లి, ఆవాలు,పసుపువంటి వాటినికూడా మిద్దె తోటల్లో పెంచుకునేందుకు ముందుకువచ్చేవారిని, ఉద్యాన శాఖ అధికారులు తగిన సలహాలు,సూచనలు ఇస్తున్నారు. సుగంధ మొక్కలు అనగా మంచి సువాసనలు ఇచ్చి,ఇంట్లో దోమలనుకూడా తరిమికొట్టడం జరుగుతుంది. వీటిలో ప్రధానంగా లెమన్ గ్రాస్,పామరోసా,దవనం,మరువము వంట వాటిని పెంచుకునేందుకు నగరవాసులు,కాలనీవాసులు అధిక శ్రద్ధను కనబరుస్తున్నారని కమీషనర్ యాస్మీన్ బాషా,ఉప సంచాలకులు ఏ. ప్రేమ్‌సింగ్‌లు "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

## ఆకు కూరలు–కూరగాయలు–పండ్లు–పూలు–ఔషధ ,సుగంధ ద్రవ్యాలను సాగు చేసేందుకు ప్రత్యేక సూచనలు –కమీషనర్ యాస్మీన్ బాషా



తెలంగాణ రాష్ట్రంలో నగరాలు,పట్టణాల్లో నివసిస్తున్న వారికి అడవుల్లో, గ్రామాల్లో లభించే ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పూలు,ఔషధ సుగంధ్ర ద్రవ్యాలను తమ ఇంటి మిద్దెలమీద, ఇంటి ఆవరణలోనే అతి తక్కువ ధరకు,నిత్యం తాజా కూర గాయలను భుజించేందుకు ఉద్యాన శాఖ తరపున తమ శాఖ అధికారులు,సిబ్బంది,పెంపకంమీద ప్రత్యేక శ్రద్ధ ఉన్నవారికి,కాలనీవాసులకు, కాలనీ ప్రతినిధులకు ప్రత్యేకంగా సాగు పెంపకంపై ఏల్లవేళలా తమవంతు అవసరమైన సూచనలు,సలహాలు ప్రచారం చేసేవిధంగా తనవంతు ప్రోత్సహాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మిన్ బాషా తెలిపారు. మిద్దె తోటల ఆవశ్యకతను అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యాన శాఖ వారు విశిష్టమైన కృషి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రధానంగా జంట నగరాల్లో మిద్దె తోటల పెంపకం,మెళకువలు,యాజమాన్యంలాంటి ఆనేక సాంకేతిక విషయాలపైన రాష్ట్ర ఉద్యాన శాఖ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలు సంయుక్తంగా ప్రతి నెల రెండవ శనివారం,నాల్గవ ఆదివారం రోజున ప్రత్యేకంగా వీటిమీద ఆసక్తిగల నగరవాసులకు గత 10 సంవత్సరాలనుంచి నగరంలోని రెడ్‌హిల్స్‌లోగల " తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్"ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, ఈ శిక్షణకు వీటిమీద ఆసక్తిగలవారినుంచి విశేష స్పందన వస్తుందన్నారు.గతంలో తమ తమ శాఖవారు కేవలం రైతు నేస్తం,సి.టి.జి.–సిటీ టెర్రస్ గార్డెన్స్ (గ్రూప్)తదితర నాన్ గెజిటెడ్‌ఆర్గనైజేషన్ వారి సహకారంతో సుమారు 52,000 మంది పై చిలుకు మిద్దె తోటల పెంపకందారులకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని కమీషనర్ యాస్మీన్ బాషా తెలిపారు. సుమారు 25 వాట్సాప్ గ్రూప్‌లద్వారాకూడ నిరంతరం పెంపకందారుల్లో నెలకున్న సమస్యలకు సంబంధించిన సమాచారాన్నికూడా వాట్సాప్‌ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఏగ్జిబిషన్ స్టాల్స్,నర్సరీ మేళావంటి కార్యక్రమాలనుకూడా నిర్వహించి,విస్తృతంగా వీటి పెంపకం,సాగు గురించి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల ఇండియన్ గ్రీన్ బిల్డింగ్‌కౌన్సిల్ గ్రీన్ ప్రాపర్టీ షోను హైటెక్ సిటీలోని ఏగ్జిబిషన్ సెంటర్లోకూడా నిర్వహించడం జరిగిందని కమీషర్ యాస్మీన్ బాషా తెలిపారు.ఈ ఏగ్జిబిషన్‌లో బిల్డింగ్ పద్ధతులు,పర్యావరణాన్ని పరిరక్షించే పరిస్థితుల గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యాన శాఖనుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ కె. శ్రీదేవి ప్రత్యేకంగా అర్బన్హీట్ ఐలాండ్ ప్రభావం,వర్షపు నీటి సేకరణ, నీటి నిల్వ పద్ధతులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు కేవలం హైదరాబాద్ నగరం పరిసర ప్రాంతాల్లోనేగాకుండా రాష్ట్రంలోని వరంగల్,వనపర్తి,సూర్యాపేట్,కరీంనగర్,ఖమ్మంవంటి జిల్లా కేంద్రాల్లోకూడ మిద్దెల తోటల పెంపకంను విస్తరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మిద్దె తోటల సాగుదారుల్లో మహిళలు(61శాతం)సాగు చేస్తున్నారని,29శాతం యువతకూడా సాగుచేయడం,,అందరిలో వీటిమీద ప్రత్యేక అవగాహన రావడం ఎంతో అభినందనీయమని ఆమె పేర్కొంటున్నారు. ఇతరులకు ప్రత్యేకంగా తమ "యూ ట్యూబ్ ఛానల్"ద్వారాకూడా తమ అనుభవాలను ప్రచారం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. సారవంతమైన మట్టి మిశ్రమంను వాడటంలో,వంటింటి వ్యర్థాలతో కంపోస్ట్ అండ్ వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసుకుని వినియోగించడంలో ,చీడపీడలను సేంద్రీయ పద్ధతుల్లో నియంత్రించడంవంటి విషయాల్లో తగిన నైపుణ్యం కనబరుస్తున్నట్లు ఆమె తెలిపారు. సాగు రంగంలో వివిధ నూతన రకాలైనటువంటి పద్ధతులను అనగా వెజి టేబుల్ గ్రాఫ్టింగ్ మొక్కలు–వంగ,టమాట,మిరప,తీగ జాతి కూరగాయలైనటువంటి కాకర,ఏగ్జొటిక్ వెరైటీస్ అయినా కూరగాయలను,పండ్ల మొక్కలను పెంచడంలో తమ ప్రతిభను తమ అధికార,సిబ్బంది చాటిచెబుతున్నట్లు ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మీన్ బాషా, ఉప ఉద్యాన సంచాలకులు గవర్నమెంట్ గార్డెన్స్ ఏ. ప్రేమ్‌సింగ్‌లు తెలిపారు.



# ప్రమాదాల నివారణకు జంక్షన్ల అభివృద్ధి

## 78 కోట్ల తో 107 జంక్షన్స్ చేపట్టిన జిహెచ్ఎంసి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జంక్షన్ల అభివృాఎద్ధి ప్రధాన లక్ష్యంగా జిహెచ్ఎంసి సౌలభ్యం, సౌకర్యం, భద్రత కల్పించడంలో చర్యలు చేపట్టింది. అదే సమయంలో రహదారిలో వాహనాల ద్వారా ప్రమాదాల నివారణకు సమర్ధవంతంగా వాహన కదలికలను నిశితంగా పరిశీలించడం జరుగుతున్నది. చాలా దేశాల్లో రోడ్డు ప్రమాదాలు 40 నుండి 60 శాతం వరకు జంక్షన్లలో జరుగుతున్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ లో జంక్షన్ల సుందరీకరణ, వాహనాలను క్రమబద్దీకరించడం, పాదచారులకు ప్రమాదాలు జరగకుండా నిరోధించడం కోసం జిహెచ్ఎంసి ప్రధాన లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన అభివృాఎద్ధి చేయడం జరుగుతున్నది. జిహెచ్ఎంసి కి ఆనుకొని ఉన్న నగరాలు, పట్టణాల్లో విపరీతంగా అభివృాఎద్ధి చెందడం జరుగుతున్నది. చుట్టూ ఉన్న నగరాల నుండి వచ్చే వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా అక్కడక్కడ ప్రధాన కూడళ్లను అభివృాఎద్ధి చేయడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న జంక్షన్ల అభివృాఎద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సర్కిల్ పరిధిలో గల ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి, ప్రమాదాలను అరికట్టేందుకు రూ.7814.94 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 107 జంక్షన్ల అభివృాఎద్ధికి జిహెచ్ఎంసి చర్యలు చేపట్టితున్నది. జిహెచ్ఎంసి లో 107 జంక్షన్ల అభివృాద్ధిలో భాగంగా ప్రమాదాలు అరికట్టేందుకు సిగ్నల్ ఏర్పాటు, పాదచారుల ప్రమదాలు జరుగకుండా ఫుట్ పాత్ నిర్మాణంతో పాటు వాహనదారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుంది. గ్రేటర్ వ్యాప్తంగా చేపట్టేందుకు ప్రతిపాదించినప్పటికి కొన్ని స్థల ప్రభావం వలన మరికొన్ని ఫెడిబులిటీ లేకపోవడం, లేదా క్యాన్సల్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 31 జంక్షన్లు పూర్తి చేయగా 13 జంక్షన్ లు వివిధ అభివృాఎద్ధి దశలో కలవు. 17 జంక్షన్లు పరిపాలన మంజూరు కావాల్సి ఉంది. 16 జంక్షన్లలో పనులు స్టార్ట్ చేయాల్సి ఉన్నవి. 8 టెండర్ ప్రాసెస్ లో కలవు. మరో 8 భూసేకరణ చేయాలి, 14 జంక్షన్లు ఫిసిబులిటీ లో లేవు. సర్కిల్ వారీగా ప్రాధాన్యత గల జంక్షన్లను గుర్తించి అభివృాఎద్ధి చేయడం జరిగింది. జంక్షన్ అభివృాఎద్ధి వలన వాహనదారులకు ఇబ్బంది లేకుండా తమ గమ్యస్థానానికి సకాలంలో ఆలస్యం లేకుండా వెళుతున్నారని చెప్పవచ్చు.

## పచ్చని చెట్లు భావితరానికి మెట్లు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పచ్చని చెట్లు నాటడమంటే భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం గాజులరా మారంలోని ఎస్.పి.ఆర్ గ్లోబల్ హైస్కూల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎస్ పి ఆర్ గ్లోబల్ హై స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై, మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ, చెట్లను పెంచడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే భాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. అనంతరం హై స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ తన పాఠశాలను శ్రీశైలం గౌడ్ సందర్శించి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఆమ్రపాలి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆదివారం జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట ఏర్పాట్లను పరిశీలించారు. ఉజ్జయిని మహంకాళి ఆలయం తో పాటు పలు దేవాలయాలకు సంబంధించిన రూట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శానిటేషన్ మొబైల్ టాయిలెట్స్ తదితర అంశాలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు ఫీల్డ్ లో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఇందిరా పార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేద్దాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః విశ్వకర్మల సమస్యల పరిష్కారం కోసం నగరంలోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 21వ తేదీ ఆదివారం సుంకోజు కృష్ణమాచార్యులు కమిటి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వకర్మలు హాజరై సంఘీభావం తెలపాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. శనివారం బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్లోని అఖిల భారత విశ్వకర్మ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్నాదం మాట్లాడుతూ 2014 నుంచి నేటి వరకు సుమారు 6 వందల మంది విశ్వకర్మలు ఆత్యహత్యలకు గురయ్యారని, పాలకులు తీసుకునే అనాలోచిత నిర్ణయాల వల్ల విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీకి నిధులు కెటాయించకపోవడంతో అనేక ఆర్ధిక పరమైన ఇబ్బందులను విశ్వకర్మలు ఎదుర్కొంటున్నారని, కార్పోరేట్ సంస్థల మాయాజాలంలో వృత్తి కరువై మానసికంగా,ఆర్ధికంగా విల విల లాడుతున్నారనిన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం విశ్వకర్మలంతా ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నేడు మనం చేసే చిన్న ప్రయత్నం రేపు మన పిల్లల భివిష్యత్ కు వెలుగు కిరణాలై ప్రసరింప చేస్తాయని అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వకర్మలు అందరు ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు కోరారు. ఈ సమావేశంలో మహాసభ గౌరవాధ్యక్షులు తల్లోజు చెన్నయాచారి, రాష్ట్ర కార్యదర్శి ఓర్వాల వీరేష్, మేడిపల్లి వెంకటేష్, లక్ష్మన్, కె. లోకనాదం తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలం అధికారులు

## అందుబాటులో ఉండాలి

### కలుషిత నీటి సమస్యను పరిష్కరించిన బాబా



బోరబండ, మేజర్ న్యూస్ : బోరబండ డివిజన్లోని ఎన్అర్అర్ పురం సైట్-1, లో మంచినీటి సరఫరాలో కాలుష్యం రావడంతో జలమండలి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఇంటిఇంటికి తిరిగి పర్యటించిన గౌరవ కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్. అప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫర చెపించి క్లోరిన్ టాబ్లెట్ వెయ్యడం జరిగింది, అనంతరం బొరబండ ప్రదాన రహదారి పైన ఉన్న నాలాని జిహెచ్ఎంసి ఎ.ఈ. తో కలిసి పర్యటించడం జరగింది. జిహెచ్ఎంసి ఈఈ. రాజ్ కుమార్ తో వాకీ టాకీ లో మాట్లాడి నాలా డిసిల్ట్ చేయలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన సమస్యకి పరిష్కరించాలని, వర్షాభావం వల్ల అందరు అదికారులు అందుబాటులో ఉండాలని సుచించారు. ఈ పర్యటనతో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సేవరాజ్ బోర్డు మేనేజర్ శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఏఈ భరత్ ఎస్.ఎఫ్.ఏలు మరియు మాన్సూన్ టీం తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

- రూ. లక్ష 50వేలు నగదు
- 11 చరవాణీలు సీజ్

జవహర్ నగర్, మేజర్న్యూస్ః గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 11 మంది పేకాటరాయుళ్లను జవహర్నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్హెచ్ఓ నాగరాజు కథనం ప్రకారం... దమ్మాయిగూడ మున్సిపల్ ద్వారకపూరి కాలనీలోని ఓఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజ్గిరి ఎస్ఓటీ పోలీసులు, జవహర్నగర్ పోలీసులు సంయుక్తంగా కలిసి శనివారం సాయంత్రం ఆఇంటి పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న పాండాల యాదగిరి, వెంకటరామిరెడ్డి, నర్శింహ, కమ్మ సురేష్, రవింద్ర, ఉదయడిరి మస్తాన్, దాసరి చెన్నకేశవ్, ఎడవల్లి నర్శింహ, శ్రీనివాస్, చిట్టిబొమ్మ సాంబశివరావు, ఆర్ నర్శింహ లనే 11 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 1లక్ష 50 వేల నగదు, 11 చరవాణిలను స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

### గురుపౌర్ణమి సందర్భంగా ఈటెల క్షమితను

## ఆహ్వానించిన నర్సింగ్ యాదవ్



అల్వాల్,మేజర్ : ఆల్వాల్ సర్కిల్ 134 డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ లో గల దత్త సాయి మందిరం లో నేడు గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయం లో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మల్కాజ్గిరి ఎమ్ పి., ఈటల .రాజేందర్ కూతురు శ్రీమతి క్షమితను దత్త సాయి మందిర నిర్వాహకులు నర్సింగ్ యాదవ్, సుధీర్ యాదవ్ లు కలసి ఆహ్వానించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందవలసిందిగా కోరారు.

# పదవీ విరమణ ప్రణాళిక ముందుగా ప్రారంభిస్తే మరింత డబ్బు ఆదా

## – బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పదవీ విరమణ ప్రణాళిక ముందుగా ప్రారంభించడం వల్ల మరింత డబ్బు ఆదా అవుతుందని బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా తెలిపారు. రోజు వారీ జీవితంలో పదవీ విరమణ ప్రణాళికను వెనుకకు నెట్టడం చాలా సులభమన్నారు. అయితే, సుదూర భవిష్యత్తు కోసం ప్లాన్ చేయాల్సిన అవసరం మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఆర్థిక భద్రత, స్థిరత్వం కోసం పదవీ విరమణ ప్రణాళికను ముందుగానే ప్రారంభించడం చాలా ముఖ్యమన్నారు. ఇప్పుడు చేయడం వల్ల జీవితంలోని ఊహించని సవాళ్లను ఆత్మవిశ్వాసంతో నావిగేట్ చేయవచ్చున్నారు. దీర్ఘకాలంలో ఎక్కువ డబ్బు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. పెరుగుతున్న ఆయుర్దాయంతో మనలో చాలా మంది స్థిరమైన ఆదాయం లేకుండా సుదీర్ఘ పదవీ విరమణ అవకాశాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు తమ పొదుపు పదవీ విరమణ చేసిన ఐదేళ్లలోపు అయిపోతుందని తెలిపారు. దీనికి ఆయుర్దాయం, దాని పదవీ విరమణ ప్రణాళికను ప్రారంభించడం చాలా కీలకమన్నారు. ముందుగా ప్రారంభించడం వల్ల ఎక్కువ పొదుపు వ్యవధిని మాత్రమే కాకుండా.. ప్రస్తుత జీవనశైలి, భవిష్యత్తు ఆకాంక్షలకు సరిపోయే పదవీ విరమణ వ్యూహాన్ని రూపొందించడంలో మీకు సహాయపడుతుందని తెలిపారు. ప్రారంభం 20, 30లలో ఆర్థిక బాధ్యతలు తరచుగా కొత్త ఖర్చులు, బాధ్యతలతో వస్తాయన్నారు. ఈ వయస్సులో పదవీ విరమణ ప్రణాళికను గ్రహించడం చాలా అవసరమన్నారు. అదే సమయంలో జీవితంలోని అన్ని ఆనందాలను కోల్పోయేలా దానితో మీపై భారం పడకుండా ఉండాలన్నారు. ముందుగా ప్రారంభించడం ద్వారా చిన్నగా ప్రారంభించవచ్చన్నారు. బహుళ లక్ష్యాలను సమతుల్యం చేసుకుంటూ క్రమంగా, స్థిరంగా పొదుపు చేసే అలవాటును పెంపొందించుకోవచ్చని తెలిపారు.

పదవీ విరమణ ప్రణాళికలో పట్టించుకోని అంశం ద్రవ్యోల్బణం అన్నారు. ఇది కాలక్రమేణా మీ పొదుపులను నాశనం చేస్తుందన్నారు. డబ్బు కొనుగోలు శక్తి తగ్గిపోతుందన్నారు. అంటే ఈ రోజు రూ. 100 విలువ 10 సంవత్సరాల తరువాత ఒకే విధంగా ఉండదన్నారు. దీన్ని రక్షించడానికి, మీ పదవీ విరమణ కార్పస్ పెద్దదిగా ఉండాలన్నారు. మీ పదవీ విరమణ ప్రణాళిక ప్రయాణాన్ని ముందుగానే ప్రారంభించడం అంటే మీ డబ్బును కాంపౌండింగ్ బహుమతిగా ఇవ్వడమన్నారు. కాంపౌండింగ్ మీ పెట్టుబడుల నుంచి వచ్చే రాబడిని తిరిగి పెట్టుబడి పెట్టడం ద్వారా కాలక్రమేణా గణనీయమైన వృద్ధికి దారి తీస్తుందన్నారు. చిన్న, స్థిరమైన పొదుపులు కూడా పదవీ విరమణ ద్వారా గణనీయమైన మొత్తంలో పేరుకుపోతాయన్నారు. క్షీణిస్తున్న ఆరోగ్యం, వైద్య ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఊహించని అత్యవసర పరిస్థితులు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పుడు, సమ్మేళనం నమ్మకమైన మిత్రుడిగా పని చేస్తుందన్నారు.



కాప్రా మేజర్ న్యూస్. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ సర్కిల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్ ను శనివారం కాప్రా సర్కిల్ మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాసు మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ నెలకొన్న పలు సంస్థలను పరిష్కరించాలని ఆయనను కోరారు. పెండింగ్ పనులతో పాటు, రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల వంటి సమస్యల కు నిధులు కేటాయించాలని ఆయన కోరినట్లు తెలిపారు. స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ త్వరలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు.

# 'అశోక్‌నగర్ చౌరస్తాలో బారికేడ్లను తొలగించాలి'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :డీఎస్సీ పరీక్షలు జరుగుతున్నాయి, గ్రూప్2 ను ప్రభుత్వం వాయిదా వేసింది. సిటీసెంట్రల్ లైబ్రరీ విద్యార్థుకు నిరసనలు చేస్తారేమోనని లైబ్రరీ వద్ద పోలీసుల నిఘా ఉండేది.అశోక్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు పోలీసులు. సికింద్రాబాద్–కోఠి వెళ్ళే ఆర్టీసీ బస్సుల రూట్‌ను మార్చివేసారు. అశోక్‌నగర్ చౌరస్తాలో బారికేడ్లతో ట్రాఫిక్ పోలీసులు దారి మళ్ళిస్తున్నారు. ఇప్పుడుప్రభుత్వం పోటీపరీక్షలపై క్లారిటీ ఇచ్చారు కాబట్టి ఈ బారికేడ్లను వెంటనే తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని 40నెంబర్ ఆర్టీసీ బస్సు రూట్‌ను యధావిధిగా ఉండేలా చూడాలని నగర ప్రజలు కోరుతున్నారు.
–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి బదిలీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రి చరిత్రలోనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సరికొత్త రికార్డును సృష్టించి, గతంలో " నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు" అనే నానుడికి ఫుల్‌స్టాప్ పెట్టి,ఉస్మానియా ఆసుపత్రి తలరాతనే పూర్తిగా మార్చివేసిన ఘనత కేవలం ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన డా. బి. నాగేందర్‌కే దక్కింది. ఏందుకంటారా..... అసలే శిథిలావస్థకు గురిఅయిన ఉస్మానియా పాత భవనం,ఈ భవనంనుంచి వర్షం కురిస్తేచాలు భవనంపైనగల పెచ్చులు ఊడిపోవడం వంటి సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. దీంతో వైద్య ఉన్నతాధికారులుసైతం ఈ భవనాన్ని తాత్కలికంగా మూసివేసి, ఇన్ పెషంట్లను కులీకుతుబ్ షా భవనంలో తాత్కలికంగా బెడ్స్‌ను ఏర్పాటుచేసి, రోగులకు ఎంతో మెరుగైన వైద్య సేవలు అందించడంతో డా. బి. నాగేందర్ ఎంతో కీలక పాత్రను పోషించారు. అంతేగాక, ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యంకోసం రావాలంటే గతంలో రోగులు,వారి సహాయకులు భయపడేవారు. అయితే, డా. బి. నాగేందర్‌మాత్రం ఎంతో చొరవ తీసుకుని,పలు స్వచ్ఛంధ సంస్థల సహాకారం, నాటి,నేటి ప్రభుత్వ సహాకారం తీసుకుని, ఉస్మానియా ఆసుపత్రిలో దశలవారిగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి, ఆసుపత్రికి ఎంతో వన్నె తెచ్చారు. అంతేగాక ఉస్మానియా ఆసుపత్రిలో చాలి చాలనీ వసతులు ఉన్నప్పటికి, రోగులకు వైద్య సేవలు అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేయకుండా,ఖరీదైన శస్త్ర చికిత్సలనుసైతం ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించి,వారి మన్ననలు అందుకున్నారు. అంతేగాక వైద్య చరిత్రలోనే ఎన్నో సంచలనాత్మకమైన ఆపరేషన్లు నిర్వహించి, ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను ఇనుమడింపజేయడంలో డా. బి. నాగేందర్ పాత్ర వర్ణించలేనిది. రోగులకు,వారి సహాయకులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ ఉండేందుకు ఎన్నో సౌకర్యాలు కల్పించి,ఉస్మానియా ఆసుపత్రిని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ళి అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. విధి నిర్వహణలో ఆసుపత్రి సిబ్బందిపట్ల ఎంతో కఠినంగా వ్యవహారించడమేగాక, ఏవరైన విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే,వారిమీద ఉగ్రరూపాన్ని ప్రదర్శించేవారు. మొత్తానికి నాడు ఉస్మానియా ఆసుపత్రి అంటే గరీబోళ్ళ ....నేడు ఉస్మానియా ఆసుపత్రి అంటే కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా శస్త్ర చికిత్సలను ఎంతో దిగ్విజయంగా నిర్వహించడంలో ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు సరికొత్త రికార్డులను సృష్టించేదిశగా ఉస్మానియా ఆసుపత్రిని తీర్చిదిద్దిన ఘనతకూడ డా. బి. నాగేందర్‌కే దక్కింది.

**నాడు ఉస్మానియా ఆసుపత్రికే బాస్....నేడు చిన్నపాటి ఆసుపత్రికి బాస్.....**

ఉస్మానియా ఆసుపత్రి అనేది మహా సముద్రంలాంటిది. ఆలాంటి ఆసుపత్రికి రెండు సంవత్సరాలు ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా, మరో ఐదేళ్ళపాటు పూర్తిస్థాయి ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పదవీ బాధ్యతలను ఎంతో దిగ్విజయంగా చేపట్టిన డా. బి. నాగేందర్‌ను గత మూడు రోజులక్రితం వైద్యశాఖ ఉన్నతాధికారులు డా. బి. నాగేందర్‌ను మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. అంతేగాక తాత్కలికంగా ఉస్మానియా ఆసుపత్రికి ఇన్‌ఛార్జీగా ఉంచారు. అయితే డా. బి. నాగేందర్‌ను ప్రభుత్వం ఏకంగా చిన్నపాటి ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేయడంపట్ల ఉస్మానియా ఆసుపత్రి వర్గాలతోపాటు రోగులుసైతం తీవ్ర ఆశ్చర్యానికి గురిఅయ్యారు. మహాసముద్రంతో ఢీకొన్న వ్యక్తిని,కేవలం చెరువులో ఈతకొట్టేవిధంగా డా. బి. నాగేందర్ బదిలీ వ్యవహారం ఆ విధంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. మొత్తానికి ఉస్మానియా ఆసుపత్రి రూపురేఖలను మార్చివేసి,ఉస్మానియా ఆసుపత్రికి సరికొత్త వన్నేను తీసుకురావడగాక,ఉస్మానియా ఆసుపత్రి చరిత్రలోనే ఏ సూపరింటెండెంట్లుకూడా చేపట్టలేని విధులు, అభివృద్ధి పనులు,శస్త్ర చికిత్సలు ఉస్మానియా ఆసుపత్రికే ఎంతో వన్నే తెచ్చాయి. అంతేందుకు కరోనా సమయంలో సాక్షాత్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వ్యవహారిస్తున్న డా. బి. నాగేందర్‌తోపాటు ఆయన సతీమణికికూడ కరోనా వ్యాధి సోకడంతో, వైద్యంకోసం వారు గాంధీ ఆసుపత్రిలో, ఆతర్వాత నిమ్స్‌లో వైద్య సేవలు పొంది, అనంతరం తిరిగి ఉస్మానియా ఆసుపత్రికి వచ్చి,తనకు అప్పగించిన విధులను ఎంతో గుండె ధైర్యంతో నిర్వహించిన ఘనతకూడ ఆయనకే దక్కింది. తన ప్రాణాలనుకూడ లేక్క చేయకుండా కరోనా సమయంలో ఉస్మానియా ఆసుపత్రికికూడ కరోనా రోగులను చేర్చుకుని వారికి తగిన వైద్య సేవలు అందించడంలోకూడ డా. బి. నాగేందర్ ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. ఏది ఏమైనా సుమారు ఏడేళ్ళపాటు మహా సముద్రంలాంటి ఉస్మానియా ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి,రోగులకు అండగా నిలిచి,వారికి మెరుగైన వైద్య సేవలను అందించడంలో ప్రొఫెసర్లు,వైద్య నిపుణులు,డాక్టర్ల,కిందిస్థాయి సిబ్బందిస్థాయి సహాకారం తీసుకుని,ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను తీసుకువచ్చిన డా. బి. నాగేందర్‌పట్ల రాష్ట్ర ప్రభుత్వం మరింత చిన్నచూపు చూపించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. డా. బి. నాగేందర్‌కు చిన్నపాటి ఆసుపత్రి అయిన మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేయడమేగాక, మహేశ్వరంలో త్వరలో ప్రారంభం అయ్యే మెడికల్ కాలేజీకికూడ డా. బి. నాగేందర్‌నే కాలేజీ ప్రిన్సిపాల్‌గాకూడ నియమించడం జరిగింది. ఏది ఏమైన డా. బి.నాగేందర్‌ను చిన్న ఆసుపత్రికి బదిలీ చేయడం సరియైన పద్ధతికాదని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయన బదిలీ విషయంలో పునరాలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన అభిమానులు,ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు అభిప్రాయపడుతున్నారు.

# 28న 'జన్మించడమే కవిత్వం' ఆవిష్కరణ..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖకవయిత్రి శైలజా మిత్ర రచించిన తాజా కవిత్వం 'జన్మించడమే కవిత్వం'పుస్తకావిష్కరణ సభను ఈనెల 28న నిర్వహిస్తున్నారు. రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి క్యాంపు కార్యాలయం(మాసబ్‌ట్యాంక్) లో ఉదయం 10గం.లకు నిర్వహిస్తున్నట్లు సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు . డా.కేవీరమణాచారి, డా.వోలేటి పార్వతీశం, పొత్తూరి సుబ్బారావు, సుధామ, ,బైసదేవదాసు, సీఎస్ రాంబాబు, పెద్దూరి వెంకటదాసు, .సంస్థ ప్రధానకార్యదర్శి వీవీ రాఘవరెడ్డి అతిథులుగా పాల్గొంటున్నారు. ఆర్.సైదులు ఆధ్వర్యంలో జానపద గీతాలాపన వుంటుందని జీవీఆర్ తెలిపారు.

# నేడు ఆకాశవాణిలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో పరిచయ కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత 75 సంవత్సరాలుగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తుందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఎంతో ప్రశంసించారు. శాసన సభ్యులుగా ఉన్న రోజుల్లో ఆకాశవాణికి తరచూ వస్తూ ఉండేవాడినని ఆయన గుర్తు చేశారు. "తెలుగు పద్మాలు" ధారావాహిక కార్యక్రమంలో భాగంగా ఆకాశవాణి హైదరాబాద్ స్టూడియోలో వెంకయ్య నాయుడు గారు ఇంటర్వ్యూ రికార్డింగ్‌లో పాల్గొన్నారు. ఆకాశవాణి విశ్రాంత ఏ.డి.జి. ,ప్రముఖ సాహితీవేత్త డా. ఆర్. అనంతపద్మనాభరావు పరిచయ కర్తగా ఉన్న ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు గారు రేడియోతో తమకు ఉన్న ప్రగాఢ అనుబంధాన్ని పలుమార్లు ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 21వ తేది ఆదివారం ఉదయం 10.00 గంటలకు అన్ని ఆకాశవాణి కేంద్రాలు పూర్తిగా ప్రసారం చేస్తాయని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం కార్యక్రమ విభాగ అధిపతి శ్రీవిష్ణుభట్ల ఉదయ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. "తెలుగు పద్మాలు" ప్రత్యేక ధారావాహిక కార్యక్రమాన్ని శ్రీ అవధానుల శ్రీహరి పర్యవేక్షణలో ప్రముఖ వ్యాఖ్యాత మడిపల్లి దక్షిణామూర్తి నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# పురస్కారాలు



సాహితీ కిరణం పురస్కార గ్రహీతలతో డాక్టర్.కేవీ రమణాచారి తదితరులు:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# జైశ్రీరాం



ప్రముఖచిత్రకారిణి విజయలక్ష్మి (సికింద్రాబాద్) బోనాలను పురస్కరించుకుని లస్కర్ ప్రజలకోసం భగవానుడు శ్రీరామచంద్రుని దీవెనలు ఉండాలను కోరుకుంటూ చిత్రించిన చిత్రము విస్మయం కల్గిస్తుంది
–ముషీరాబాద్,మేజర్ న్యూస్

# వినతి



గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాల నేతలు దేవేందర్, బుచ్చయ్యశేఖర్‌గుప్త తదితరులు రాష్ట్రపౌర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రియాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# రామాంతపూర్ హెచ్‌పిఎస్‌లో ఇన్వెస్టిచర్ వేడుక 2024

- హెచ్‌పిఎస్ విద్యార్థి నాయకుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన ముఖ్య అతిథి శిఖాగోయెల్
- వైఫల్యాన్ని స్వీకరించి దాని నుండి నేర్చుకోండి, అది మిమ్మల్ని బలపరచనివ్వండి, శిఖా గోయెల్ యువకులకు, బాలికలకు చెప్పారు
- విషయాలు జరిగే వరకు వేచి ఉండకండి. దాని కోసం పనిచేసే వారికే విజయం వస్తుంది : శిఖా గోయెల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భవిష్యత్ నాయకులను అభివృద్ధి చేసే లక్ష్యంతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ యొక్క ఇన్వెస్టిచర్ వేడుక 2024. విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నగరంలోని రామంతాపూర్‌లోని దాని ప్రాంగణంలో జరిగింది. శిఖా గోయెల్, ఐపిఎస్ ఎడిజిపి సిఐడి మహిళా సేఫ్టీ వింగ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఎఫ్ఎస్ఎల్ సైబరాబాద్ టీజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె - ఎన్‌సిసి ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ ప్లాటూన్లను తనిఖీ చేశారు, కొత్త నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో హెడ్ బాయ్ సాన్విత్ మురారి, హెడ్ గర్ల్ రాగి నిత్య నేతృఎత్వంలోని కొత్త ప్రిఫెక్టోరియల్ టీమ్‌కు విధులను ప్రదానం చేశారు. కెప్టెన్లు యషిక, షానయ నేతృత్వంలోని ప్రాథమిక విభాగం విద్యార్థులు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించారు, ఉత్సాహం, శ్రద్ధాశక్తులతో సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో, తరగతుల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తిస్తూ బహుమతి ప్రదాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి శిఖా గోయెల్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రివర్గాన్ని అభినందించారు. కృషి, ఆశయం, పని నీతి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నేను మిమ్మల్ని 16-17 ఏళ్ల వయస్సులో గల యువతీ, యువకులు, మీ ఛాతీపై బ్యాడ్జిలు, మీ చేతుల్లో జెండాలను బట్టి చూడటం లేదు. నేను మిమ్మల్ని సమాజానికి భవిష్యత్తు నాయకులుగా, ఆవిష్కర్తలుగా, మార్పు చేసేవారిగా చూస్తున్నాను నేను కూడా చిన్నప్పుడు ఉజ్వల భవిష్యత్తు గురించి కలలు కన్నాను. కానీ నేను 10వ తరగతి వరకు అంత గొప్ప విద్యార్థిని కాదు. నన్ను సివిల్ సర్వెంట్‌గా దారిలోకి తెచ్చింది కలల సాధన కాదు. వైఫల్యంపై భయం. నా 10వ తరగతి బోర్డు పరీక్షల్లో రాణించలేననే భయం నన్ను కష్టపడి చదివి బాగా రాణించేలా చేసింది. 'కలలు కనండి, కలలు కనండి, కలలు కనండి' అని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఒకప్పుడు చెప్పిన విషయాన్ని విద్యార్థులకు గుర్తుచేస్తూ మనలోని ఆశయం, నిప్పులే మనల్ని గొప్పతనం కోసం ప్రయత్నిస్తున్నాయని శిఖా గోయల్ అన్నారు. విషయాలు జరిగే వరకు వేచి ఉండకండి. విజయం కోసం కృషి చేసిన వారికే దక్కుతుంది. మీ కంఫర్ట్ జోన్ నుండి బయటకు వెళ్లండి. సాహసం చేయండి. విఫలమైనా పట్టించుకోకండి. అపజయం లేకుండా ఏదీ సాధించలేదు. మీరు విఫలమైనప్పుడు, మీరు బౌన్స్ బ్యాక్ కావాలి. కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలి. ఎన్నో ఎత్తుపల్లాలు ఉంటాయి. వారిని మీ ముందుకు తీసుకెళ్లండి, మీ ప్రయత్నాలను కొనసాగించండి. ప్రసిద్ధ బాస్కెట్‌బాల్ లెజెండ్ మైఖేల్ జోర్డాన్ ఇలా అన్నాడు: నేను నా కెరీర్‌లో 9000 కంటే ఎక్కువ షాట్లను కోల్పోయాను, నేను పదే పదే విఫలమయ్యాను, అందుకే నేను విజయం సాధించాను. మీరు జీవితంలో నావిగేట్ చేస్తున్నప్పుడు దీన్ని గుర్తుంచుకోండి. వైఫల్యాన్ని స్వీకరించండి, దానినుండి నేర్చుకోండి, అది మిమ్మల్ని బలపరచనివ్వండి. నేవీ ఎఎన్‌ఒ కమాండర్ రామకృష్ణ, ఆర్మీ ఎఎన్‌ఒ ప్రమోద్ రెడ్డి, ఎయిర్‌ఫోర్స్ ఎఎన్‌ఒ నవీన్ నేతృత్వంలోని ఎన్‌సిసిఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించింది, ఉత్తమ నేవీ క్యాడెట్ యు శ్రేష్ట కేన్ ఆఫ్ ఆనర్ అందుకున్నారు. హెచ్‌పిఎస్ సొసైటీ ప్రెసిడెంట్ గుస్తీ నోరియా, హెచ్‌పిఎస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, బిఒజి సభ్యుడు ఎంఎ ఫైజ్ ఖాన్, హెచ్‌పిఎస్ సొసైటీ మాజీ ప్రెసిడెంట్ శ్యామ్ మోహన్, బిఒజి మెంబర్ ఆదిత్య రెడ్డి, అశ్వని కాంత రావు,సభ్యుడు, ఎంసి హెచ్‌పిఎస్ సొసైటీ పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి, స్కంద్ బాలి, ప్రిన్సిపాల్, బేగంపేట్ హెచ్‌పిఎస్ ఇతర పూర్వ విద్యార్థుల సభ్యులు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. సాన్విత్ మురారి, రాగి, నిత్య ఇద్దరూ 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలలో ప్రధాన బాలుడు, బాలికగా బాధ్యతలు చేపట్టారు. అకడమిక్ ఎక్సలెన్స్‌కు అవార్డులు అందజేశారు. గోల్డ్ మెడల్ విజేతలకు వారి పతకాలను అందజేశారు. సహ కరిక్యులర్ యాక్టివిటీస్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి సత్కరించారు. కొత్త నాయకుల నుండి అంకితభావం, సమగ్రతను వాగ్దానం చేస్తూ జాతీయ గీతంతో వేడుక ముగిసింది.

# సఫోలా మ్యూస్లీతో తన బ్రేక్‌ఫాస్ట్ పోర్ట్ ఫోలియోను విస్తరించిన మారికో

## తన కొత్త మ్యూస్లీ శ్రేణిని ప్రారంభించిన సఫోలా, ఫ్లేవర్ క్రంచ్ ద్వారా అల్పాహారాన్ని ఉత్తేజపరుస్తుంది!




హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన మారికో, పెద్దల బ్రేక్ ఫాస్ట్ విభాగంలో బ్రాండ్ వాటాను పెంచే లక్ష్యంతో ఫ్లేవర్ పాప్స్‌తో సఫోలా మ్యూస్లీని ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఏళ్లుగా సఫోలా తన విస్తృత అల్పాహార శ్రేణితో అగ్రగామిగా నిలిచింది. ఓట్స్‌లో భారతదేశ నంబర్ 1 బ్రాండ్‌గా అవతరించింది. పీనట్ బట్టర్, తేనె మొదలైన వర్గాలకు పొడిగింపులను ప్రారంభించింది. వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి వీలుగా సౌకర్యవంతమైన పోషణను 'ఉత్తేజం'గా చేయడానికి సఫోలా నిరంతరం ఆవిష్కరణలను తీసుకువస్తోంది. తని వారసత్వం, నిబద్ధతపై ఆధారపడి ఈ బ్రాండ్ కరకర లాడే మ్యూస్లీతో మూడు కొత్త రుచికరమైన, సువాసనగల ఎంపికలు-కేసర్ క్రంచ్, బెర్రీ క్రంచ్ మరియు చోకో క్రంచ్ లతో ఈ విభాగాన్ని మరింతగా విస్తరించింది. పాలతో అనుబంధించబడిన ప్రసిద్ధ రుచులను దృష్టిలో ఉంచుకుని సఫోలా శ్రేణి మ్యూస్లీని ప్రారంభించింది - ఇది గొప్ప, సుగంధ కేసర్ అయినా, పండ్ల మంచితనం అయినా, లేదా రుచికరమైన చాక్లెట్ అయినా. ఈ రకా లు ప్రత్యేక ఫ్లేవర్ పాప్స్ ఫార్మాట్ని చేర్చడం ద్వారా వచ్చే ఫ్లేవర్, క్రంచ్తో అల్పాహారాన్ని ఆహ్లాదకరమైన, సంతృప్తికరమైన అనుభవంగా మార్చడానికి వీలుగా రూపొందించబడ్డాయి. మల్టీగ్రెయిన్, మిల్లెట్ సహజ మిశ్ర మంతో తయారు చేయబడిన, పాప్‌మేక్ సఫోలా మ్యూస్లీ చివరి బైట్ వరకు తిరుగులేని విధంగా క్రంచీగా ఉంటుంది. అంతేకాకుండా, ప్రతి ఫ్లేవర్ కూడా 15-ఇన్-1 పండ్లు, కాయలు, గింజలు, మిల్లెట్, మరిన్ని వాటి మిశ్ర మంతో కలిపి రుచి బొడిపెలను సంతృప్తిపరిచేలా రూపొందించబడింది, ఇది పోషకాహారానికి దీన్ని పవర్ హౌస్‌గా చేస్తుంది. ఈ కొత్త ఉత్పత్తుల విడుదల గురించి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ - ఇండియా ఫుడ్స్ బిజినెస్ (మారికో లిమి టెడ్) వైభవ్ భంచావత్ మాట్లాడుతూ, మ్యూస్లీ కేటగిరీలోకి మేం వేసిన అడుగు అనేది టేస్ట్ ఫస్ట్ ధోరణితో వినియోగదారులకు బెటర్ ఫర్ యు ఉత్పత్తులు అందించాలన్న మా బ్రాండ్ విధానానికి అనుగుణంగా ఉంది. సౌకర్యవంతమైన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల అవసరం పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులు తమ అల్పాహారం ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండాలని కోరుకుంటున్నారని కూడా మేం అర్థం చేసుకున్నాం. .సఫోలా మసాలా ఓట్స్ ద్వారా ఓట్స్ ను ఉత్తేజపరిచే విధంగా చేయడంలో మేం సాధించిన విజయం వలెనే మ్యూస్లీ వంటి కొత్త వయస్సు వర్గానికి ఉత్సాహం, పరిచయాన్ని కలిగించే అవకాశాన్ని మేం గుర్తించాం. సువాసన మరియు తిరుగులేని క్రంచీ అనుభవం అందించే మా ప్రత్యేకమైన ఫ్లేవర్ పాప్ల ఫార్మాట్ ద్వారా వినియోగదారులకు ఆనందాన్ని అందించాలన్నది మా ఆలోచన. క్రంచ్ ఫ్లేవర్ పాప్లతో సఫోలా మ్యూస్లీ కింద విడుదల చేసిన ఈ ప్రసిద్ధ రుచులు వినియోగదారులకు రోజంతా దూసుకెళ్లేందుకు వీలుగా వారి ఉదయాన్ని ప్రకాశవంతం చేయడానికి సహాయపడతాయని మేం నమ్ముతున్నాం అని అన్నారు. మారికో లిమిటెడ్ గురించి, వెల్‌నెస్ కేటగిరీలలో పని చేస్తున్న భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఉత్పత్తుల కంపెనీలలో ఒకటి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, మారికో భారతదేశంలో, ఆసియా, ఆఫ్రికాలోని ఎంచుకున్న మార్కెట్ల ద్వారా విక్రయించ బడిన ఉత్పత్తుల ద్వారా సుమారు1.2 బిలియన్ల టర్నోవర్‌ను నమోదు చేసింది. పారాచూట్, సఫోలా, సఫోలా ఫిట్టీఫై, హెయిర్ కేర్, పారాచూట్ అడ్వాన్స్‌డ్, నిహార్ నేచురల్, మెడికర్, ప్యూర్ సెన్స్, కోకో సోల్, రివైవ్, సెట్ వెట్, లివాన్, జస్ట్ హెర్బ్స్, ట్రూ ఎలిమెంట్స్, బేర్డో, ప్లిక్స్ వంటి బ్రాండ్ల పోర్ట్ ఫోలియో ద్వారా మారికో ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరి జీవితాన్ని స్పృజించింది. విదేశీ వినియోగదారు ఉత్పత్తుల పోర్ట్ ఫోలియో పారాచూట్, పారాచూట్ అడ్వాన్స్‌డ్, హెయిర్‌కోడ్, ఫియాన్సీ, కైవిల్, హెర్క్యులస్, బ్లాక్ చిక్, కోడ్ 10, ఇంగ్వే, ఎక్స్-మెన్, ప్యూరిటి డి ప్రావెన్స్, ఆలివ్, టువాన్ ఫాట్, ఐసోప్లస్ వంటి బ్రాండ్లతో గ్రూప్ ఆదాయంలో దాదాపు 26%కి దోహదం చేస్తుంది.

# బోనాల సందర్భంగా రోడ్లకు మరమత్తులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 20):బోనాల పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది రోడ్లకు మరమ్మత్తులు చేశారు. శ్రీ రామ కాలనీలో బోనాల పండుగను పురస్కరించుకొని మున్సి పల్ కమిషనర్ వాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి రోడ్లకు, డ్రైనేజీ పనులకు శనివారం తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించారు. వర్షాల కారణంగా కాలనీలో ఎక్కడైతే రోడ్లు గుంతలుగా ఏర్పడ్డాయో అక్కడ కంకరను వేసి గుంతలను పూడ్చారు. అలాగే ప్రధాన రహదారిలో గల డ్రైనేజీ లీకేజీలకు మరమ్మత్తులు చేశారు. బోనాల పండుగ వేల కాలనీలోని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, రజినీకాంత్, శ్రీను మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా బోయిని రవీందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 20) : భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా శంషాబాద్ మండలం పెద్దగోల్కోండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు బోయిని రవీందర్ ముదిరాజ్‌ని నియమించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు, అంకితమై, నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తు... సహచర కార్యకర్తలతో పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మీ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ఉధ్యామాలు చేపట్టడం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు బీజేపీ పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాల్లో పార్టీని మరింత విస్తరించడానికి మీ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గందమల్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఓబీసీ మోర్చా కార్యవర్గం సభ్యులు బోయిని రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతు... నా పనితనాన్ని గుర్తించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ పార్టీ పెద్దలు నామీద నమ్మకముంచి నాకు అప్పగించిన గురుతమైన బాధ్యతను పార్టీ ఆదేశాల మేరకు తప్పకుండా నా వంతు బాధ్యతను సక్రమంగా నిర్వమిస్తానని నిరంతరం ప్రజా బాహుళ్యంలో వుంటు అన్ని వర్గాల ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తు భారతీయ జనతాపార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని బోయిని రవీందర్ ముదిరాజ్ అన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన సభావట్ రాజేందర్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 20) : మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్కాస్ తాండకు చెందిన కాంగ్రెస్ యువ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు పదవికి శనివారం ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో యూనివర్సిటీలో ఉద్యమాలు చేసిన రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు, రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్ని గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ. 1లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు వరకు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని రాజేందర్ పేర్కొన్నారు.